


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

విజన్ లక్ష్యాలకు అనుగుణంగా

## వీబీ జీ రామ్‌జీ పనులు

ఉపాధి హామీలో పెండింగ్ పనులు పూర్తి చేయండి
పథకంపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



- వివరాలు 2 లో..

## నేడు ఢిల్లీకి సీఎం

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరుకానున్న చంద్రబాబు
పారిశ్రామిక దిగ్గజాలతో పెట్టుబడులపై సమావేశాలు




ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబు హాజరవుతారు. ఏపీని సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి.. అక్కడే ప్రముఖ పారిశ్రామికవేత్తలతో విస్తృత సమావేశాలు నిర్వహిస్తారు.

2

- మనమే ఏఐని శాసిద్దాం: మోదీ



కృత్రిమ మేధ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉంది. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలి. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని సదస్సు చాటుతోంది. –'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో ప్రధాని నరేంద్ర మోదీ. *(జాతీయంలో)*

- నిండైన ఆశీర్వాదం



జైపూర్‌లోని బృందావన్‌లో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి.

# 'వైసీపీ నెవర్ ఎగైన్..
# కూటమి వన్స్ ఎగైన్'

- ఏపీకి ఆ పార్టీ తీవ్ర హానికరం..
- సీమ ప్రాజెక్టులకు జగన్ మహాద్రోహం
- ఒక్క సంతకంతో 102 ప్రాజెక్టుల రద్దు
- అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల ధ్వజం
- గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ రంగంలో 33 శాతం, ఎక్సైజ్‌లో 24 శాతం ఆదాయం
- 'ఒక్క ఓటు.. వంద లాభాలు'
- బడ్జెట్‌పై చర్చలో సమాధానం

4



## కర్నూలుకు క్లస్టర్ వర్శిటీ ఖాయం

వచ్చే విద్యా సంవత్సరంలో పనులు పూర్తిచేస్తాం
శాసనసభలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్



3

### సమగ్రశిక్ష సిబ్బంది జీతాల పెంపుదలపై కేంద్రంతో మాట్లాడతాం

త్వరలోనే మరో డీఎస్సీ ప్రకటిస్తాం: శాసనసభలో లోకేష్



పాడిరైతు సాధికారతే

## హెరిటేజ్ పారదర్శకత!

- వినిపించే అబద్ధాలు కాదు, కనిపించే నిజాలు నమ్మండి
- 'ఎక్స్' పోస్టులో వైస్ చైర్మన్, ఎండి నారా భువన్వేశ్వరి
- వాస్తవాలు గ్రహించాలంటూ హెరిటేజ్ విజన్‌పై వీడియో

6

ఢిల్లీ హైకోర్టులో

## 'సాక్షి'కి ఎదురు దెబ్బ

# దమ్ములేకే దొంగ డ్రామాలు!

- అసెంబ్లీకి వచ్చే ధైర్యం మీకు, మీ వైసీపీకి లేదు
- అలవాటుగా నాలుగ్గోడల మధ్య డ్రామాలకే పరిమితం
- 'హ్యాబిచ్యువల్ అఫెండర్' పద్ధతులు ఇకనైనా మానండి
- ప్రపంచం గేట్స్‌ని చూస్తుంటే.. మీరు బిస్కెట్స్‌ని చూస్తున్నారు
- లోకేష్‌పై విమర్శలు.. మీ ఉనికి కోసమేగా..
- 'కల్తీ' రాజకీయాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదు
- జగన్ దుర్మార్గ రాజకీయాలపై హోంమంత్రి అనిత నిప్పులు

5



అసెంబ్లీ ప్రశ్నోత్తరాల కథనాలు లోపలి పేజీలలో..

జగన్ దౌర్భాగ్య రాజకీయాలపై హోంమంత్రి వంగలపూడి అనిత నిప్పులు చెరిగారు. ఏ అంశాన్నైనా అసెంబ్లీలో చర్చించాల్సిన బాధ్యతను విస్మరించి.. నాలుగ్గోడల మధ్య దొంగ డ్రామాలతో పబ్బం గడుపుకుంటున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచం మొత్తం బిల్‌గేట్స్‌ని చూస్తుంటే.. వైసీపీ నాయకుడు ఆయన తిన్న బిస్కెట్స్ గురించి మాట్లాడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. లోకేష్‌పై విమర్శలకు దిగడం.. జనంలో జగన్ ఉనికిని కాపాడుకోవడానికేనని ధ్వజమెత్తారు. కల్తీ డ్రామాలు, కుట్ర రాజకీయాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తూనే.. 'హ్యాబిచ్యువల్ అఫెండర్' పద్ధతులకు ఇకనైనా స్వస్తి చెప్పాలని హోంమంత్రి అనిత హితవు పలికారు.

## డిన్నర్ విత్ లోకేష్..

ఒంగోలు, బాపట్ల ఫుల్ జోష్!
వేడుకలా ప్రజాప్రతినిధుల ఆత్మీయ కలయిక

6



నో పాలిటిక్స్.. నో అసెంబ్లీ డిష్కషన్స్.. ఓన్లీ ముచ్చట్లు. సరదాగా ఆట పట్టించుకోవడాలు. 'డిన్నర్ విత్ లోకేష్. ఒంగోలు, బాపట్ల ఫుల్ జోష్' అన్నట్టే సాగింది యువనేత రోజూ నిర్వహిస్తున్న ఆతిథ్య ఆత్మీయ అనుబంధ వేడుక. ఆ మధుర క్షణాల్లోని ఒక దృశ్యమే ఇది.

## భారత నౌకాదళమా.. భళా!

అంతర్జాతీయ యుద్ధనౌకల వేడుక దినోత్సవంగా విశాఖ బీచ్‌లో గురువారం సిటీ పరేడ్ అట్టహాసంగా సాగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై.. హెలికాప్టర్లు, యుద్ధవిమానాలు, యుద్ధ నౌకల విన్యాసాలను తిలకించారు. మెరైన్ కమాండోల సాహసాలు ఔరా అనిపించాయి. మొత్తం 60 నౌకాదళ హెలికాప్టర్లు, విమానాలు గగనతలంలో సందడి చేసి.. సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయి.



## అసెంబ్లీని మురిపించిన నేత కళ



చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించేందుకు శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చేనేత స్టాల్స్ అతివలను మురిపించాయి. ఈ స్టాల్స్‌ను సభాపతి అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు ప్రారంభించారు. పలువురు మంత్రులు స్టాల్స్‌ను సందర్శించిన నేతన్నల కళా నైపుణ్యానికి మురిసిపోయారు.

8

## విజన్ లక్ష్యాలకు అనుగుణంగా

# వీబీ జీ రామ్‌జీ పనులు




- ఉపాధి హామీలో పెండింగ్ పనులు పూర్తి చేయండి
- పథకంపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వీబీ జీ రామ్‌జీ పథకం కింద పనులు చేపట్టేందుకు తగిన కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు శ్రద్ధపెట్టాలని సూచించారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎం ఛాంబరులో వీబీ జీ రామ్‌జీ పథకంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదినుంచి అమల్లోకి రానున్న పథకాన్ని గ్రామీణ స్థాయిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులతో అనుసంధానించాలని సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిపోయిన పెండింగ్ పనులు తక్షణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వేజ్ కాంపోనెంట్ కింద రూ.4,619 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.1,962 కోట్లు వెచ్చించినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దేశవ్యాప్తంగా మెటిరియల్ కాంపోనెంట్ కింద వ్యయం చేసిన రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. డిమాండ్ డ్రివెన్ పథకంగా వీబీ జీ రామ్‌జీ కింద రాష్ట్రానికి అవసరమైన పనులు చేపట్టేలా కార్యాచరణ చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు, జల్ జీవన్ మిషన్ కింద మరమ్మతులు, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు, ఇతర ప్రజాభవనాల నిర్మాణం, ట్రాన్స్‌పోర్టు షెడ్లు, పార్కింగ్ ప్రాంతాల అభివృద్ధి, కమ్యూనిటీ ఆస్తుల అభివృద్ధికి అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. అలాగే నీటి భద్రత, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రకృతి విపత్తులను ఎదుర్కోనేందుకు చేపట్టే పనులను కూడా ఈ పథకం కింద చేపట్టవచ్చని పేర్కొన్నారు.

# నేడు ఢిల్లీకి సీఎం

- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరుకానున్న చంద్రబాబు
- పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ కానున్న ముఖ్యమంత్రి

అమరావతి, ఫిబ్రవరి 19: అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026కు ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు హాజరవుతున్నారు.ఏపీని సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి.. అక్కడ ప్రముఖ పారిశ్రామికవేత్తలతో భేటీ అవుతారు. శుక్రవారం ఉదయం జైపూర్‌నుంచి ఢిల్లీకి చేరుకుంటున్న సీఎం.. భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ సమ్మిట్ వేదికకు వెళ్తారు. 9.30గంటలకు ఏఐ యాక్సిలరేటర్స్, ఫ్యూయలింగ్ ఇండియాస్ ఎకనామిక్ గ్రోత్ అనే అంశంపై జరిగే ప్లీనరీ సెషన్‌లో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి సీఎం పాల్గొనున్నారు. అనంతరం రాష్ట్రంలో ఏఐ మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి కల్పనకు సంబంధిం చిన కొన్ని ఒప్పందాలు రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చు కోనుంది. ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఏపీలోని 10లక్షలమంది యువతకు నైపుణ్యాలు కల్పించేలా ప్రతిష్టాత్మక ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది. క్వాంటంతోపాటు ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటుకు యూనిసీసీ సంస్థతోనూ ఒప్పందం జరుగనుంది. ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు ఎన్ఐఈఎల్ఐటీతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకోనుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ ఏర్పాటుకు ఐఐటీ మద్రాస్ కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రకటన చేయనున్నారు. అనంతరం క్వాంటెలా ఇంక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీధర్ గాంధీతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అవుతారు. మద్యాహ్నం 12 గంటలకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించే రౌండ్ టేబుల్ కార్యక్రమంలో పాల్గొంటారు. కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అనే అంశంపై నిర్వహించే రౌండ్ టేబుల్ సదస్సులో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి ముఖ్యమంత్రి చర్చించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ఏఐ సమ్మిట్ వేదిక వద్దే యునైటెడ్ కింగ్ డమ్‌కు చెందిన ప్రతినిధి బృందంతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. బ్రిటన్ ఏఐ, ఆన్‌లైన్ సేఫ్టీ విభాగం మంత్రి కనిష్క నారాయణ్, భారత్‌లో యూకే హై కమిషనర్ లిండి కెమరాన్, వాతావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ మినిస్టర్ కౌన్సెలర్ శాలీ టేలర్ తదితరులతో ముఖ్యమంత్రి సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు అరామ్కో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ అయితుకైర్, అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలేతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా సమావేశమవుతారు. అనంతరం ఢిల్లీనుంచి బయల్దేరి రాష్ట్రానికి చేరుకుంటారు.

## జైపూర్‌లో సీఎం

కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ వివాహానికి హాజరయ్యేందుకు గురువారం సాయంత్రం సీఎం చంద్రబాబు జైపూర్‌కు బయలుదేరారు. సాయంత్రం 5గంటలకు విజయవాడనుంచి జైపూర్‌కు బయలుదేరిన సీఎం.. జైపూర్‌లోని బృందావన్ ప్యాలెస్‌లో జరిగే వివాహానికి హాజరై రాత్రికి అక్కడే బస చేస్తారు. శుక్రవారం ఉదయం జైపూర్‌నుంచి బయల్దేరి ఢిల్లీలో జరిగే ఇండియా ఇంపాక్ట్ ఏఐ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారు.



జైపూర్‌లోని బృందావన్‌లో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి.





చైతన్యరథం

# కర్నూలుకు క్లస్టర్ వర్సిటీ ఖాయం

- వచ్చే విద్యా సంవత్సరంలో పనులు పూర్తిచేస్తాం
- శాసనసభలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి సంబంధించి రూ.139 కోట్లు మంజూరుకాగా, అందులో రూసా పథకం కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం. బ్యాలెన్స్ పనులు వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... క్లస్టర్ యూనివర్సిటీలో పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.74.5కోట్లు అవసరమన్నారు. ‘ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్ అప్రోచ్‌తో అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఇందుకోసం వర్టికల్ –హారిజంటల్ ఇంటిగ్రేషన్ చేపట్టాల్సి ఉంది. అవసరమైన ఎకో సిస్టమ్‌ను అక్కడ సృష్టించాల్సి ఉంటుంది. కర్నూలు పార్లమెంటులో కూటమి ప్రభుత్వం వచ్చాక పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్నాయి. ఇందులో భాగంగా స్పెషలైజేషన్‌పై దృష్టి సారించడానికి కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం’ అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర విభజన తర్వాత నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలులో సిల్వర్ జూబ్లీ, కేవీఆర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజి ఫర్ ఉమెన్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలను ఒకే గూటికిందకు తెచ్చి క్లస్టర్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. గతంలో ముఖ్యమంత్రి చొరవచూపి రూసా పథకం కింద రూ.55 కోట్లు మంజూరు చేయించి, పనులు చేపట్టారు. భవనాల నిర్మాణం చేపట్టి ఎంఎస్ వైరాలజీ, కెమికల్ టెక్నాలజీ, ఎంసీఏవంటి కోర్సులు ప్రారంభించేందుకు జగన్నాథగట్టు పక్కన 50ఎకరాల్లో క్లస్టర్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం క్లస్టర్ యూనివర్సిటీని నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20కోట్ల పెండింగ్ బిల్లులను కూడా మంజూరు చేసింది. అయితే కాంట్రాక్టర్ ఇంత వరకు పనులు మొదలుపెట్టలేదు. కాంట్రాక్టర్ సెక్యూరిటీని కూడా తొలగించడంతో అక్కడి భవనాలు అసాంఘికకార్యకలాపాలకు నిలయం గా మారాయి. తక్షణమే అసంపూర్తిగా ఉన్న భవనాలు పూర్తిచేసి,కర్నూలు క్లస్టర్‌యూనివర్సిటీ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే చరితారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సమగ్రశిక్ష సిబ్బంది జీతాల
# పెంపుదలపై కేంద్రంతో మాట్లాడతాం

- కర్నూలు జిల్లాలో అవసరమైన సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేస్తాం
- త్వరలోనే మరో డీఎస్సీ ప్రకటిస్తాం: శాసనసభలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్య రథం): ‘సమగ్రశిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి జీతాల పెంపుదలపై వచ్చే ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో చర్చిస్తాం. కేంద్రంతో కూడా సంప్రదిస్తా’మని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడకుదిటి ఈశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్ల జీతాలు దక్షిణ భారతంలోని తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే ఏపీలోనే అత్యధికంగా ఉన్నాయన్నారు. గతంలో మూడు నెలలకోసారి జీతాలు ఇవ్వగా, ప్రస్తుతం ప్రతినెలా 1న జీతాలు చెల్లిస్తున్నాం. సమగ్ర శిక్ష అనేది సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్. ఇందులో 60శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా, 40శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేస్తుంది. అందువల్ల ఏ నిర్ణయం తీసుకున్నా కేంద్రప్రభుత్వ ఆమోదంతోనే తీసుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాలో సీజనల్ హాస్టళ్లు పెంచాలన్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి చేసిన విజ్ఞప్తిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... కర్నూలు జిల్లాలో అవసరమైనమేర నూటికి నూరుశాతం సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. “యువగళం పాదయాత్ర సందర్భంగా ఆలూరు, ఆదోని, మంత్రాలయంలో పర్యటించినపుడు ఆ ప్రాంతం ఎంత వెనుకబడి ఉందో ప్రత్యక్షంగా చూశాను. నంద్యాల, కర్నూలు పార్లమెంటు నడుమ ఎంతో వ్యత్యాసం కనిపించింది. నిన్న జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో కర్నూలు పార్లమెంటు పరిధిలో వస్తున్న పరిశ్రమలకు అదనపు ఇన్సెంటివ్స్ కూడా ప్రజాప్రభుత్వం ఆమోదించింది. ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం. గత ఏడాది జరిగిన డీఎస్సీలో కూడా కర్నూలు జిల్లాకు ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేశాం. అయినా ఇప్పటికీ టీచర్ –స్టూడెంట్ రేషియో అక్కడ తక్కువగా ఉంది. త్వరలో మరో డీఎస్సీ ప్రకటించబోతున్నాం. అందులో కర్నూలు పార్లమెంటుపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తాం. ఆ ప్రాంతంలో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తాం” అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ఉగాదికి మరో డీఎస్సీ?

- 3600 పోస్టుల భర్తీ చేసే అవకాశం
- గతేడాది సిలబస్, నిబంధనలే ఈసారీ అమలు
- కసరత్తు పూర్తి చేస్తున్న పాఠశాల విద్యాశాఖ

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం మరో డీఎస్సీ ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని ఇటీవల విద్య, ఐటీ మంత్రి లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు నోటిఫికేషన్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఉగాది సందర్భంగా ఉపాధ్యాయ నియామకాలకు ప్రకటన విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి ఖాళీల వివరాలను పాఠశాల విద్యాశాఖ సేకరించింది. అన్ని రకాల పోస్టులూ కలిపి 3,600 వరకు ఉండొచ్చు. ఆదర్శ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్లు, సంక్షేమ శాఖలకు చెందిన పాఠశాలల నుంచి ప్రాథమికంగా వివరాలు తీసుకున్నారు.

జాబ్ క్యాలెండర్‌లో భాగంగా త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ గురువారం స్పష్టం చేయడం తెలిసిందే. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మాట్లాడిన ఆయన.. సమగ్ర శిక్షా అభియాన్‌లో ఒప్పంద ఉద్యోగుల వేతనాల పెంపు అంశంపై ప్రశ్నకు సమాధానమిస్తూ.. త్వరలో డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాలతో సర్వశిక్ష అభియాన్‌లో ఏపీలోనే ఎక్కువ జీతాలు చెల్లిస్తున్నామని చెబుతూనే.. కేంద్ర పథకం కనుక ప్రస్తుత అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తామనీ హామీ ఇచ్చారు. అలాగే, ఈసారి డీఎస్సీలో కర్నూలుకు ఎక్కువ టీచర్ పోస్టులను మంజూరు చేస్తామనీ మంత్రి లోకేష్ స్పష్టం చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో –పాఠశాల విద్యాశాఖ చేపట్టిన డిఎస్పీ నోటిఫికేషన్ సన్నద్ధతపై అభ్యర్థుల్లో ఉత్సాహం కనిపిస్తోంది.

# బీసీ రిజర్వేషన్ల ఖరారుకు కమిషన్

- ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏర్పాటు
- 45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్లకు ఖరారుకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్‌ను నియమిస్తూ.. సీనియర్ ఐఏఎస్ మాజీ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ నిర్ధారించేందుకు బీసీ జనాభా లెక్క తేల్చాలని కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీ జనాభా లెక్కలను తేల్చేందుకు.. సంబంధిత సంస్థలు, ముఖ్యమైన వ్యక్తులు, ఇతర సంఘాల నుంచి వివరాలు సేకరించాలని ప్రభుత్వం పేర్కొంది. 45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఏపీ సర్కార్ ఉత్తర్వుల్లో ఆదేశాలు జారీ చేసింది.

## శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు
# మంత్రి నారా లోకేష్‌కు సాదర ఆహ్వానం





ఉండవల్లి (చైతన్య రథం): మంగళగిరిలో ఫిబ్రవరి 22నుంచి మార్చి 5వరకు జరగనున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌ను దేవాలయ ఆహ్వాన కమిటీ సాదరంగా ఆహ్వానించింది. ఈ మేరకు గురువారం ఆలయ ఈవో, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆహ్వానపత్రిక అందించారు. ఈనెల 22న శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ప్రారంభించాలని మంత్రిని కోరారు. ప్రమాణస్వీకారం తర్వాత ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మొదటిసారి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌ను ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కోగంటి సునీల్‌కుమార్‌తోపాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్'



- ఏపీకి ఆ పార్టీ తీవ్ర హానికరం..
- సీమ ప్రాజెక్టులకు జగన్ తీరని ద్రోహం
- ఒక్క సంతకంతో 102 ప్రాజెక్టుల రద్దు
- అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల ధ్వజం
- గత ప్రభుత్వంతో పోల్చుకుంటే
- మైనింగ్ రంగంలో 33 శాతం,
- ఎక్సైజ్‌లో 24 శాతం ఆదాయం
- 'ఒక్క ఓటు.. వంద లాభాలు'
- బడ్జెట్‌పై చర్చలో సమాధానం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర 2026-27 ఆర్థిక సంవత్సరా నికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అసెంబ్లీలో గురువారం జరిగిన చర్చలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గత ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. వైసీపీ గత పాలనపై మంత్రి మండిపడ్డారు. 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూట మి వన్స్ ఎగైన్' అంటూ అసెంబ్లీ వేదికగా పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే స్టాట్యూటరీ వార్నింగ్ నిరంతరం ఇస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దేశస్థు ల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొం దించుకోవాలని సూచించారు. అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని మంత్రి వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభు త్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు.

### భూకేటాయింపుల్లో లాభాలు, నష్టాలివి

కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన నష్టాలను మంత్రి సభలో ఏకరువు పెట్టారు. సీఎం చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే.. కియా, హెచ్‌సీఎల్, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేద ని గుర్తుచేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, వ్యాన్ పిక్, బ్రాహ్మణి స్టీల్స్ కు భూములిచ్చినా..ఒక్క ఎంఎస్‌ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

### చంద్రబాబు చొరవతో సీమ ఉత్పత్తులకు బ్రాండింగ్

రాయలసీమ హార్టికల్చర్ హబ్ అంశంపై సభలో పయ్యావుల ఆసక్తికర కామెంట్లు చేశారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చొరవ తో పరిశ్రమల్లోనే కాదు.. పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతు న్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చి కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని పొలాలను కొంటున్నారని, దానిమ్మ పండిస్తున్నారని వెల్లడిం చారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోందంటూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ చేసిన ద్రోహాన్ని మంత్రి పయ్యావుల వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో రద్దు చేశారని జగన్‌పై ఫైర్ అయ్యా రు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడం లేదని నాడు కేంద్రానికి అప్పటి ఇరిగేషన్ స్పెషల్ సీఎస్‌గా ఉన్న ఆదిత్య నాథ్ దాస్ స్పష్టం చేశారంటూ డాక్యుమెంట్లను మంత్రి పయ్యావు ల కేశవ్ సభలో ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ రిప్లైలో 'ఒక్క ఓటు.. వంద లాభాలు' అంటూ కూటమి ప్రభుత్వం చేసిన పనులను మంత్రి పయ్యావుల ప్రస్తావించారు.

*ఒక్క ఓటు - అమరావతికి రూ.12 వేల కోట్లు*
*ఒక్క ఓటు -పోలవరానికి రూ.15 వేల కోట్లు*
*ఒక్క ఓటు - విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11 వేల కోట్లు*
*ఒక్క ఓటు - విశాఖకు గూగుల్ డేటా సెంటర్*
*ఒక్క ఓటు - విశాఖకు రైల్వే జోన్*
*ఒక్క ఓటు - పూర్వోదయ స్కీం*
*ఒక్క ఓటు - రాయలసీమ హార్టికల్చర్ హబ్*
*ఒక్క ఓటు - అమరావతికి క్వాంటమ్ వ్యాలీ*
*ఒక్క ఓటు - విద్యుత్ ఛార్జీల తగ్గింపు*
*ఒక్క ఓటు - వేలాది కోట్ల నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే లైన్లు*
*ఒక్క ఓటు - ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్*
*ఒక్క ఓటు - టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు*
*ఒక్క ఓటు - కేవలం మూడురోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు 610 ఎంఓయూలు*
*ఒక్క ఓటు - ఆడబిడ్డలకు భద్రత*
*ఒక్క ఓటు - రాయలసీమకు హంద్రీ - నీవా కాల్వల ద్వారా కృష్ణా జలాలు*
*ఒక్క ఓటు - అమరావతికి రాజధానిగా చట్టబద్ధత*
*ఒక్క ఓటు- రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు.. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు*
*ఒక్కఓటు- టీచర్ రిక్రూట్‌మెంట్, పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం*
*ఒక్క ఓటు - లక్షల కోట్ల సంక్షేమం*
*ఒక్క ఓటు - 20 లక్షల ఉద్యోగాల కల్పనకు రోడ్ మ్యాప్*
*ఒక్క ఓటు - లక్షల కోట్ల అభివృద్ధి*
*ఒక్క ఓటు - పోర్టులు, ఎయిర్ పోర్టులు*
*ఒక్క ఓటు - ఇంటింటికి తాగు నీటి కనెక్షన్లు*
*ఒక్క ఓటు - గుంతల్లేని రోడ్లు*

# ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించడంపై దృష్టిపెట్టండి
- అందుకు అనుగుణంగా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలి
- జాబ్ క్యాలెండర్‌తోపాటే వర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీకీ కసరత్తు
- ఏపీ ఎస్ఎస్‌డీసీ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష
- కోచింగ్ సెంటర్ల నిర్వహణపై సుప్రీం మార్గదర్శకాల అమలుపైనా చర్చ



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్న తరుణంలో ఉపాధి కల్పనపైనే యంత్రాంగం దృష్టిపెట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో గురువారం ఏపీ ఎస్ఎస్‌డీసీ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గ్రౌండ్ అయిన పరిశ్రమల్లో ఈ ఏడాది 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా అధికారులు రూట్ మ్యాప్ రూపొందించాలని లోకేష్ సూచించారు. ఇప్పటికే గ్రౌండ్ అయిన పరిశ్రమల్లో పెద్దఎత్తున యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి సారించాలన్నారు. రిలయన్స్ సీబీజీ, జూపిటర్, లారెన్స్ ఫార్మా, హెట్రో డ్రగ్స్‌తోపాటు రాష్ట్రంలో కొత్తగా వస్తున్న రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు అవసరమైన నైపుణ్యాలను గుర్తించి యువతకు స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ చేపట్టాలని సూచించారు. ఇందుకు అవసరమైన కరిక్యులమ్ రూపకల్పనలో ఆయా రంగాల్లో పేరుగాంచిన పరిశ్రమల సలహాలను తీసుకోవాలన్నారు. "ఇప్పటికే కొన్ని ప్రధాన సంస్థలు నేరుగా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలను నెలకొల్పాయి. వాటిని అధ్యయనం చేసి.. అదేతరహాలో ఐటీఐలకు అనుబంధంగా శిక్షణ కేంద్రాలు ఏర్పాటయ్యేలా చూడాలి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో మూడునెలలకోసారి నిర్వహిస్తున్న జాబ్ మేళాల ద్వారా యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తున్నాయి. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి" అని లోకేష్ దిశానిర్దేశం చేశారు.

### త్వరలో ఏఐ ఆధారిత నైపుణ్యం పోర్టల్

నైపుణ్యం పోర్టల్‌పై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ... సాధ్యమైనంత త్వరలో పోర్టల్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ... ఇందుకు సంబంధించి ఇప్పటికే మాడ్యూల్స్ సిద్ధమయ్యాయి. 25 రంగాలకు సంబంధించి డేటా ఇంటిగ్రేషన్ పూర్తైంది. వాటిలో 1,14,899 ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 3,100 విదేశీ ఉద్యోగాలూ ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 16మంది రిక్రూటర్స్ కూడా రెడీగా ఉన్నారు. ఇందులో ట్రయల్ బేసిస్‌లో ఇప్పటికే 20వేలమందికి పైగా విద్యార్థులు, 60వేలమంది జాబ్ సీకర్స్‌కు విజయవంతంగా కీలకమైన ఏఐ ఆధారిత ఇంటర్వ్యూలు నిర్వహించాం" అని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు.

### అధ్యాపక పోస్టుల భర్తీపై సమీక్ష

రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ అధికారులతో సమీక్షించారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా గత ఏడాది నిర్వహించిన డీఎస్సీ తరహాలో ఉగాదికి విడుదల చేయబోయే జాబ్ క్యాలండర్‌లో అధ్యాపక పోస్టుల నోటిఫికేషన్ కూడా ఇచ్చి, భర్తీకి చర్యలు చేపట్టాలని సూచించారు.

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన విదేశీ యూనివర్సిటీలకు (ఫారిన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్)కు ప్రోత్సాహకాలు, విధివిధానాలపై చర్చించారు. విద్యార్థుల ఆత్మహత్య, మానసిక ఒత్తిడి నివారణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కోచింగ్ సెంటర్ రెగ్యులేషన్స్ రూపకల్పనపై పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# దమ్ము లేకే దొంగ డ్రామాలు!

- అసెంబ్లీకి వచ్చే ధైర్యం మీకు, మీ వైసీపీకి లేదు
- అలవాటుగా నాలుగ్గోడల మధ్య డ్రామాలకే పరిమితం
- 'హ్యాబిచ్యువల్ అఫెండర్' పద్ధతులు ఇకనైనా మానండి
- ప్రపంచం గేట్స్‌ని చూస్తుంటే.. మీరు బిస్కెట్స్‌ని చూస్తున్నారు
- లోకేష్‌పై విమర్శలు.. మీ ఉనికి కోసమేగా..
- 'కల్తీ' రాజకీయాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదు
- జగన్ దుర్మార్గ రాజకీయాలపై హోంమంత్రి అనిత నిప్పులు



అమరావతి (చైతన్య రథం): మాజీ సీఎం జగన్‌రెడ్డి వైఖరిపై హోంమంత్రి వంగలపూడి అనిత నిప్పులు చెరిగారు. బాధ్యతగల ప్రజా ప్రతినిధిగా అసెంబ్లీకి వచ్చి చర్చించాల్సింది పోయి, ప్రజలను ఎదుర్కోలేక మీడియా వెనుక దాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వైసీపీ దుర్మార్గ విధానాలపై విరుచుకుపడ్డారు."మూడు గంటలపాటు ఏకబిగిన అబద్ధాలు చెప్పడంలో ఆరితేరిన జగన్‌రెడ్డి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించొచ్చు. తన సొంత బ్లూమీడియా(సాక్షి)లో పదే పదే అబద్ధాలు చూపిస్తే.. అవి నిజమైపోతాయనుకోవడం అతని భ్రమ. పోలీసు పరిభాషలో చెప్పాలంటే ఆయనొక 'హ్యాబిచ్యువల్ అఫెండర్' (అలవాటుగా నేరాలు చేసే వ్యక్తి). 35ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ప్రతిష్టాత్మకంగా ఎదిగిన హెరిటేజ్ సంస్థపై జగన్ అక్కసు వెళ్లగక్కుతున్నారు. తిరుమల లడ్డు కల్తీ అన్న మహాపాపంనుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఢిల్లీ హైకోర్టు కూడా హెరిటేజ్‌పై అసత్య ఆరోపణలు తొలగించాలని ఆదేశించిందన్న విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలి" అని హితవు పలికారు. "హెరిటేజ్‌కన్నా రెట్టింపు పాలు సేకరించే




2015లో నెయ్యి ధరకి, ఇప్పటి ధరకి తేడా ఏంటని జగన్ ప్రశ్నిస్తున్నారు. భారతీరెడ్డిని అడగండి.. సాక్షి పేపర్ ధర అప్పట్లో ఎంత? ఇప్పుడు ఎంత? భారతీ సిమెంట్ ధర అప్పుడు ఎంత? ఇప్పుడు ఎంత? 2015లో పాల ప్యాకెట్ ధర రూ.19 ఉంటే, ఇప్పుడు రూ.40 ఉంది. పాలు ధర పెరిగినప్పుడు నెయ్యి ధర పెరగదా? పాలేలేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే సొంతం.

ఇందాపూర్ డైరీని హెరిటేజ్ యూనిట్ అని జగన్ అనడం అతని అజ్ఞానానికి నిదర్శనం. హెరిటేజ్ ఎప్పుడూ ట్యాంకర్లతో నెయ్యిని సరఫరా చేయదు. కేవలం కన్స్యూమర్ మార్కెటింగ్ మాత్రమే చేస్తుంది. ఇందాపూర్ నుంచి హెరిటేజ్ కేవలం చీజ్, పన్నీర్‌వంటివి మాత్రమే కొనుగోలు చేస్తుంది తప్ప, నెయ్యి సరఫరాలో ఎటువంటి సంబంధం లేదు" అని వివరించారు.

"2015లో నెయ్యి ధరకి, ఇప్పటి ధరకి తేడా ఏంటని జగన్ ప్రశ్నిస్తున్నారు. భారతీరెడ్డిని అడగండి.. సాక్షి పేపర్ ధర అప్పట్లో ఎంత? ఇప్పుడు ఎంత? భారతీ సిమెంట్ ధర అప్పుడు ఎంత? ఇప్పుడు ఎంత? 2015లో పాల ప్యాకెట్ ధర రూ.19 ఉంటే, ఇప్పుడు రూ.40 ఉంది. పాలు ధర పెరిగినప్పుడు నెయ్యి ధర పెరగదా? పాలేలేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే సొంతం" అని అనిత ఎద్దేవా చేశారు. "బోలే బాబా మిల్క్ ఫుడ్ ఇండస్ట్రీస్ వేరు. స్కామ్‌లో ఉన్న బోలే బాబా ఆర్గానిక్ మిల్క్ లిమిటెడ్ వేరు. కనీసం రిజిస్ట్రేషన్ నెంబర్లు, కంపెనీ స్థాపించిన సంవత్సరాలు చూసుకోకుండా బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారు. జగన్‌రెడ్డి తన ముఖానికి మసి అంటుకుంటే అద్దాన్ని తుడుస్తున్నారే తప్ప, తన ముఖం తుడుచుకోవడం లేదు. ఆరు నెలలు సావాసం చేస్తే వీళ్లు వాళ్లవుతారన్నట్టు.. జగన్‌రెడ్డి దగ్గర ఉండి బొత్స కూడా అలాగే తయారయ్యారు. మీడియా ముందు చీజ్ ప్యాకెట్ చూపిస్తూ అది నెయ్యి అని చెప్పడం చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావట్లేదు. కనీసం ఆ రెండింటికీ తేడా తెలియని స్థితిలో ఉన్నారా?" అని ప్రశ్నించారు. బోలే బాబా పేరుతో ఉన్న రెండు కంపెనీలను ఒకటిగా చూపించి జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారు. బోలే బాబా మిల్క్ ఫుడ్ ఇండస్ట్రీస్ 2004లో స్థాపించబడింది. ఇది ఎప్పుడూ టీటీడీకి నెయ్యి సరఫరా చేయలేదు. బోలే బాబా ఆర్గానిక్ మిల్క్ లిమిటెడ్ 2020లో (వైసీపీ హయాంలో) స్థాపించబడింది. స్కామ్‌లో ఉన్నది, సీబీఐ చార్జ్ షీట్‌లో నిందితుడిగా ఉన్నది ఈ కంపెనీయే. కంపెనీల పేర్లు ఒకేలా ఉన్నంత మాత్రాన అన్నీ ఒకటే అయిపోవు. హెరిటేజ్ ఏ ఊరిలో ఉన్నా దాని సీఈవో, డైరెక్టర్లు వాళ్లే ఉంటారు. కానీ ఈ బోలే బాబా కంపెనీల రిజిస్ట్రేషన్ నెంబర్లు, ఎన్ఐసి కోడ్‌లు, చివరకు యజమానులు కూడా వేరు. స్కామ్ చేసిన వారు జైన్ అయితే, సరఫరా చేయని వారు అగర్వాల్స్. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తికి ఈ చిన్న లాజిక్, సీఐఎన్ నెంబర్లు చూడటం తెలియకపోవడం విచారకరం. ఏదో వెంకటేశ్వర అని పేరు ఉంటే రాష్ట్రంలో ఉన్న వెంకటేశ్వర కంపెనీలన్నీ ఒకటేనా? సూట్ కేస్ కంపెనీలు నడిపే మీకు, సిస్టమాటిక్‌గా వ్యాపారం చేసే కంపెనీల విలువల గురించి ఏం తెలుస్తుంది? కేవలం ప్రజల దృష్టి మళ్లించడానికి నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోం. మీరు ఏవో కాగితాలు పట్టుకుని ఆధారాలు అని గొప్పలు చెప్పుకున్నారు కదా. అందుకే మేము ఈ క్లారిటీ ఇస్తున్నాం. నిజంగా మీకు దమ్ముంటే చర్చకు రండి, మీ అజ్ఞానాన్ని ప్రజల ముందు ఉంచుతాం" అని హోంమంత్రి అనిత తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

తిరుమల లడ్డులో రసాయనాల ముద్ద కలిసింది నిజమని సిట్ రిపోర్ట్, ఎన్‌డీడీబీ రిపోర్ట్ తేల్చి చెప్పాయి. సాక్షాత్తు మీ బాబాయి వైవీ సుబ్బారెడ్డే మీ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందని ఒప్పుకున్నారు. మరి కల్తీ జరిగిందని తెలిసినప్పుడు ఆ టెండర్లను ఎందుకు రద్దు చేయలేదు? టెండర్ నిబంధనలను ఎందుకు నీరుగార్చారు?" అని హోంమంత్రి ప్రశ్నించారు. నెయ్యి కావాలంటే పాలు ఉండాలి జగన్ రెడ్డి! కానీ మీరు పాలు ప్రొక్యూర్మెంట్ అవసరం లేదనేలా టెండర్ కండిషన్లు మార్చేశారు. రూ.250 కోట్ల టర్నోవర్ ఉండాలనే నిబంధనను రూ.150 కోట్లకు ఎందుకు తగ్గించారు? మీ అనుకూల కంపెనీలకు దోచిపెట్టడానికే ఈ మార్పులు చేశారని స్పష్టంగా అర్థమవుతోంది. కల్తీ గురించి మాట్లాడమంటే.. హెరిటేజ్, ఇందాపూర్ అంటూ సంబంధంలేని విషయాలను లాగుతున్నారు. జగన్‌రెడ్డి.. ఆధారాలు లేవని పదే పదే అబద్ధాలు ఆడుతున్నారు. దమ్ముంటే ఒకసారి సిట్ రిపోర్ట్ చదవండి. అది ఇంగ్లీష్‌లో ఉంటే ఎవరినైనా అడిగి తెలుగులో ట్రాన్స్‌లేట్ చేయించుకోండి. రూ.250 కోట్ల స్కామ్ జరిగిందని, రసాయనాల ముద్ద లడ్డూలో

మేము చర్చకు సిద్ధమని మూడు రోజులుగా మొత్తుకుంటున్నాం. మీవాళ్లు కౌన్సిల్‌లో గొడవ చేసి బయటికి వచ్చి చర్చకు అవకాశమివ్వమని డ్రామాలాడుతున్నారు. అక్కడ కూర్చున్న చైర్మన్ మీ పార్టీ వ్యక్తి కాదా? మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, సభకు వచ్చి మాట్లాడండి. ఆధారాలు లేకుండా థంబ్‌నైల్స్ రాజకీయాలు చేయడం మానుకోండి. మా పాలన ఎలా ఉందో ప్రజలను అడగండి. తల్లికి వందనం అందుకుంటున్న తల్లులను అడగండి. దీపం పథకం కింద సిలిండర్లు పొందుతున్న గృహిణులను అడగండి. 16,000 డిఎస్సీ పోస్టులు, 5,700 కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన యువతను అడగండి. దేశంలోనే అత్యధికంగా రూ.4,000 పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.



కలిసిందని రిపోర్టులు క్లియర్‌గా చెబుతున్నాయి. మీ బాబాయ్ వైవి సుబ్బారెడ్డే కల్తీ జరిగిందని ఒప్పుకున్నాక కూడా మీకు ఇంకేం ఆధారాలు కావాలి?" అని నిలదీశారు.

ప్రపంచం గర్వించే బిల్ గేట్స్ మన రాష్ట్రానికి వస్తే అది మనందరికీ గర్వకారణం. కానీ మీ గ్యాంగ్ ఆ స్థాయిని విస్మరించి.. ఆయన తాగిన టీ ఖర్చు, తిన్న బిస్కట్స్ ఖర్చు గురించి మాట్లాడుతోంది. మీస్థాయి ఏంటో అక్కడే అర్థమైపోయింది. టెర్రరిజాన్ని అరికట్టవచ్చు కానీ, మీలాంటి 'కల్తీ టెర్రరిస్టులను' అరికట్టడం ప్రజలకే సాధ్యం. నారా లోకేష్ తన సొంత డబ్బులతో ఫ్లైట్ టికెట్ కొనుక్కుని, తన సొంత ఖర్చులతో క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్తే మీకెందుకు అంత అక్కసు? ఆయన నిన్న మ్యాచ్ చూసి, ఆ రోజు ఉదయాన్నే బిల్ గేట్స్‌ను రిసీవ్ చేసుకుని, ఆయనతో కలిసి ఇన్నోవేషన్స్ గురించి చర్చించారు. యువ నాయకుడిగా ఆయన ఎదుగుతుంటే చూసి నేర్చుకోండి తప్ప, ఇలా బురద చల్లకండి. లోకేష్‌కు క్రీడా స్ఫూర్తి ఉంది కాబట్టే.. వరల్డ్ కప్ సాధించిన మహిళా క్రికెటర్లను ఇంటికి పిలిచి, 2 కోట్ల నగదు, ఇంటి స్థలం, గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చి సత్కరించారు. మీరు జనాలు ఓడగొడితే ఇంట్లో కూర్చుని టీవీలో మ్యాచ్‌లు చూస్తున్నారు. ఆయనను జనాలు గెలిపిస్తే బయటకి వెళ్లి ప్రజల కోసం పని చేస్తూ సరదాగా మ్యాచ్ చూస్తున్నారు. ఆ తేడా గమనించండి. తప్పులు చేసిన వాళ్లు తమ మీద ఉన్న బురదని పదిమందికి అంటించాలని చూస్తారు. జగన్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ధర్మం ఎప్పుడూ గెలుస్తుంది, మీ 'హ్యాబిచువల్ క్రిమినల్' మెంటాలిటీకి ప్రజలే బుద్ధి చెబుతారు" అని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

"మేము చర్చకు సిద్ధమని మూడు రోజులుగా మొత్తుకుంటున్నాం. మీవాళ్లు కౌన్సిల్‌లో గొడవ చేసి బయటికి వచ్చి చర్చకు అవకాశమివ్వమని డ్రామాలాడుతున్నారు. అక్కడ కూర్చున్న చైర్మన్ మీ పార్టీ వ్యక్తి కాదా? మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, సభకు వచ్చి మాట్లాడండి. ఆధారాలు లేకుండా థంబ్‌నైల్స్ రాజకీయాలు చేయడం మానుకోండి. మా పాలన ఎలా ఉందో ప్రజలను అడగండి. తల్లికి వందనం అందుకుంటున్న తల్లులను అడగండి. దీపం పథకం కింద సిలిండర్లు పొందుతున్న గృహిణులను అడగండి. 16,000 డిఎస్సీ పోస్టులు, 5,700 కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన యువతను అడగండి. దేశంలోనే అత్యధికంగా రూ.4,000 పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఆదివారం వచ్చినా సరే ముందు రోజే పెన్షన్ అవ్వతాతల చేతిలో పెడుతున్న ప్రభుత్వం మాది. జగన్.. మీరు మూడు గంటలు మాట్లాడినా అందులో ఒక్కటంటే ఒక్క నిజం లేదు. తప్పులు చేసి ఇతరులపై నెట్టేసే మీ 'హ్యాబిచ్యువల్ క్రిమినల్' బుద్ధిని ప్రజలు గమనిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అది మాకంటే మీకు బాగా తెలుసు కాబట్టే ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. ధర్మమెప్పుడూ గెలుస్తుందని, తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వారు శిక్ష అనుభవించక తప్పదు" అని హోంమంత్రి అనిత తీవ్ర స్వరంతో హెచ్చరించారు.



ప్రపంచం గర్వించే బిల్ గేట్స్ మన రాష్ట్రానికి వస్తే అది మనందరికీ గర్వకారణం. కానీ మీ గ్యాంగ్ ఆ స్థాయిని విస్మరించి.. ఆయన తాగిన టీ ఖర్చు, తిన్న బిస్కట్స్ ఖర్చు గురించి మాట్లాడుతోంది. మీస్థాయి ఏంటో అక్కడే అర్థమైపోయింది. టెర్రరిజాన్ని అరికట్టవచ్చు కానీ, మీలాంటి 'కల్తీ టెర్రరిస్టులను' అరికట్టడం ప్రజలకే సాధ్యం. నారా లోకేష్ తన సొంత డబ్బులతో ఫ్లైట్ టికెట్ కొనుక్కుని, తన సొంత ఖర్చులతో క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్తే మీకెందుకు అంత అక్కసు? మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ధర్మం ఎప్పుడూ గెలుస్తుంది, మీ 'హ్యాబిచ్యువల్ క్రిమినల్' మెంటాలిటీకి ప్రజలే బుద్ధి చెబుతారు"

# పాడిరైతు సాధికారతే హెరిటేజ్ పారదర్శకత!

- వినిపించే అబద్ధాలు కాదు, కనిపించే నిజాలు నమ్మండి
- 'ఎక్స్' పోస్టులో వైస్ చైర్మన్, ఎండి నారా భువనేశ్వరి
- వాస్తవాలు గ్రహించాలంటూ హెరిటేజ్ విజన్‌పై వీడియో



అమరావతి (చైతన్య రథం): 33 ఏళ్లుగా ప్రతి ఇంటికీ తాజా, ఆరోగ్యకరమైన పాల ఉత్పత్తులు అందిస్తూ, ప్రతి పాడి రైతుకూ సాధికారత కల్పించడమే హెరిటేజ్ లక్ష్యమని హెరిటేజ్ ఫుడ్స్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. రైతుల సాధికారత, పారదర్శకతకు తమ సంస్థ కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈమేరకు సామాజిక మాధ్యమం (ఎక్స్)లో గురువారం ట్వీట్ చేసిన భువనేశ్వరి "రూ.4 కోట్ల సంస్థగా ప్రారంభమై రూ.4,000 కోట్ల సంస్థగా ఎదిగినా.. నాణ్యత విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. అన్ని ఉత్పత్తులూ 25 నాణ్యత పరీక్షలు దాటిన తర్వాతే.. మీ ఇంటికి చేరుతున్నాయి. 500కి పైగా నిపుణులు ప్రమాణాలను పర్యవేక్షిస్తున్నారు. తొమ్మిది రాష్ట్రాల్లో దాదాపు 3 లక్షలమంది రైతులతో తాము పారదర్శకత, న్యాయమైన ధర, సమయానికి చెల్లింపులు అనే సూత్రాలపై ముందుకు సాగుతున్నాం. నేను విడుదల చేస్తున్న వీడియోను పూర్తిగా వీక్షించి నిజాన్ని మీరే గ్రహించండి. కళ్లతో చూసిందే నమ్మండి" అని పేర్కొన్నారు.

## ఢిల్లీ హైకోర్టులో 'సాక్షి'కి ఎదురు దెబ్బ

దిల్లీ (చైతన్య రథం): దిల్లీ హైకోర్టులో సాక్షి మీడియాకు ఎదురుదెబ్బ తగిలింది. హెరిటేజ్ సంస్థపై నిరాధార, అసత్య ఆరోపణల వార్తలను తక్షణం తొలగించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెరిటేజ్ ఫుడ్స్‌కి, బోలెబాబా డెయిరీకి సంబంధం పేరుతో సాక్షి మీడియా కథనాలు రాసుకొచ్చింది. దీనిపై హెరిటేజ్ యాజమాన్యం రూ.100 కోట్లకు పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సాక్షి మీడియాకు నోటీసులు జారీ చేసింది. 24 గంటల్లోగా టెలికాస్ట్ చేసిన అన్ని లింకులను తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. లింకులు తొలగించకుంటే.. మెటా, గూగుల్, యూట్యూబ్ చర్యలు చేపట్టాలని ఆదేశించింది.

# చీజ్‌కి, నెయ్యికి తేడా తెలియదా?

**సభా సమయాన్ని వృథా చేస్తున్నారు - మండలిలో మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్**

**- విజిల్స్ వేస్తూ వైసీపీ హంగామాపై ఆగ్రహం**



అమరావతి(చైతన్యరథం): వైసీపీ ఆందోళనతో ఏపీ శాసన మండలిలో గందరగోళ పరిస్థితి నెలకొంది. మండలిలో వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో నిరసనకు దిగారు. చైర్మన్ పోడియం వద్ద విజిల్స్ వేస్తు హంగామా చేయడంతో సభ కొద్దిసేపు వాయిదా పడింది. సభలో వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి సిగ్గులేదంటూ వ్యాఖ్యలు చేశారు. మండలిలో వైసీపీ సభ్యులు చేస్తున్న హంగామాపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు మంత్రి అచ్చెన్నాయుడు. 'చీజ్‌కి నెయ్యికి తేడా తెలియని ప్రతిపక్షం ఉండటం మన దౌర్భాగ్యం' అని వ్యాఖ్యానించారు. గత మూడురోజులుగా ప్రభుత్వం తరపున స్పష్టమైన సమాధానాలు ఇస్తున్నా వైసీపీ సభ్యులు కావాలని సభా సమయా న్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు ఏ సంబంధం ఉన్నా ఆధారాలు తీసుకొచ్చి చూపించాలని.. గంటల తరబడి చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి సవాల్ విసిరారు. ఎల్‌వోపీ బొత్స సత్యనారాయణ ప్రెస్‌మీట్ పెట్టి.. చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. 'ఒక సీనియర్ సభ్యుడిగా ఉన్న బొత్సకు చీజ్‌కి నెయ్యికి తేడా కూడా తెలియడం లేదు. ఇది మన దౌర్భాగ్యం' అని అన్నారు. హెరిటేజ్ సంస్థ లీగల్ నోటీసులు ఇచ్చినా వైసీపీ బుద్ధి మార్చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# డిన్నర్ విత్ లోకేష్..

**ఒంగోలు, బాపట్ల ఫుల్ జోష్! - వేడుకలా ప్రజాప్రతినిధుల ఆత్మీయ కలయిక**



ఉండవల్లి (చైతన్య రథం): నిత్యం రాజకీయాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, నియోజకవర్గ సమస్యలతో క్షణం తీరికలేకుండా గడిపే ప్రజాప్రతినిధులను మంత్రి నారా లోకేష్... ఓ మూడు గంటలపాటు ఇవేమీ సంబంధంలేని సరికొత్త ఆనంద ప్రపంచంలో ఉంచారు. మంత్రి నారా లోకేష్ గురువారం రాత్రి ఉండవల్లి నివాసంలో ఇచ్చిన విందుకు ఒంగోలు, బాపట్ల కూటమి ప్రజాప్రతినిధులు కుటుంబాలతో హాజరయ్యారు. అతిథులను లోకేష్ ఆత్మీయంగా ఆహ్వానించారు. నో పాలిటిక్స్.. నో అసెంబ్లీ డిష్కషన్స్.. సరదా సంభాషణలు.. ఆట పట్టించుకోవడం.. ఫుల్ జోష్‌తో సాగింది విందు. నేతలు ఒకరికొకరు బాగా పరిచయమున్నా.. కుటుంబసభ్యుల మధ్య అంతగా పరిచయాలు ఉండవు. ఈ ఆత్మీయ కలయిక నేతల కుటుంబసభ్యులనూ కలిపింది. మహిళలు, పిల్లలు చక్కగా కలిసి మెలిసి మాట్లాడుతూ ఎంజాయ్ చేశారు. వివిధ సమస్యలు, అభివృద్ధి పనుల కోసం ప్రజాప్రతినిధులు ఇచ్చిన గ్రీవెన్స్ స్టేటస్ రిపోర్టును వారికి అందజేశారు. విందు అనంతరం ఆడపడుచులకు 'మా ఇంటి గౌరవం' అంటూ మహిళలకు మంగళగిరి పట్టుచీరలు అందించారు లోకేష్. ఈ విందు సమావేశానికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు మంత్రి డీఎస్ బీవీ స్వామి (కొండపి), దామచర్ల జనార్దన్ (ఒంగోలు), కందుల నారాయణరెడ్డి (మార్కాపురం), ఎం అశోక్ రెడ్డి (గిద్దలూరు), ముక్కు ఉగ్రనరసింహారెడ్డి (కనిగిరి), ఇంటూరి నాగేశ్వరరావు (కందుకూరు), బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, మంత్రి అనగాని సత్యప్రసాద్ (రేపల్లె), మంత్రి గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి), నక్కా ఆనంద్ బాబు (వేమూరు), ఏలూరి సాంబశివరావు (పర్చూరు), ఎంఎం కొండయ్య యాదవ్ (చీరాల), వేగేశ్న నరేంద్రవర్మరాజు (బాపట్ల), బీఎన్ విజయ్ కుమార్ (సంతనూతలపాడు) హాజరయ్యారు.











# మన మంగళగిరి... మన లోకేష్... మన చేనేత

**- పుట్టింటి పట్టుచీరలతో వనితల సంతోషం**

మంగళగిరి (చైతన్యరథం): సందర్భం ఏదైనా, ఎక్కడైనా మంగళగిరి చేనేతను ప్రమోట్ చేయడంలో నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ ముందుంటారు. ప్రధాని మోదీని కలిసినా, బిల్‌గేట్స్ షేక్ హ్యాండ్ ఇచ్చినా మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి.. తన నియోజకవర్గ చేనేత గొప్పతనాన్ని వారికి వివరిస్తారు. చేనేతకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్న లోకేష్ తాను ఇస్తున్న విందులోనూ మంగళగిరి చేనేతకు ప్రత్యేక ప్రచారం కల్పిస్తున్నారు. మహిళలకు చీరలంటే ఎంత ఇష్టమో చెప్పక్కర్లేదు. ప్రజాప్రతినిధులను విందుకు ఆహ్వానిస్తున్న లోకేష్.. కుటుంబసభ్యులైన మహిళలకు మంగళగిరి చీరలను కానుకగా అందజేస్తున్నారు. ఒక కుటుంబంగా భావించే టీడీపీ నేతల కుటుంబసభ్యులు... టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ఇచ్చిన మంగళగిరి పట్టుచీరలను తమ పుట్టింటి వారు




పెట్టిన చీరలుగా భావిస్తూ మురిసిపోతున్నారు. గురువారం రాత్రి లోకేష్ ఇచ్చిన విందుకు హాజరైన బాపట్ల, ఒంగోలు పార్లమెంటు నియోజవర్గాల ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులు లోకేష్ ఇచ్చిన మంగళగిరి పట్టుచీరలను అమూల్యమైన కానుకగా తీసుకెళ్లారు.

# సర్పంచులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త

**- 15వ ఆర్థిక సంఘ నిధుల వినియోగానికి అనుమతి**

అమరావతి (చైతన్యరథం): గ్రామ పంచాయతీ సర్పంచులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 5న చేసిన తీర్మానాల మేరకు నిధులు వినియోగించుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. పనులు చేసి మెజర్మెంట్స్ పుస్తకాల్లో నమోదు చేస్తే బిల్లులు చెల్లించవచ్చని తెలిపింది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణ యంతో పంచాయతీల్లో పెండింగ్ బిల్లుల చెల్లింపులు వేగవంతం కానున్నాయి.

# విద్యుత్ శాఖలో ఖాళీలు త్వరలోనే భర్తీ చేస్తాం

- ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 2,947 పోస్టులు
- 1,02,538 కొత్త ఉచిత వ్యవసాయ కనెక్షన్లు
- 2028-30 నాటికి 4000 మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యం
- అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం): ఏపీ తూర్పు ప్రాంత విద్యుత్ పంపి ణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీ ల పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. గురువారం అసెంబ్లీ వేదిక గా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ కీలక ప్రకటన చేశారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో మొత్తం 2,947 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటి వివరాలను మంత్రి సభకు వెల్లడించారు. ఎనర్జీ అసిస్టెంట్లు 581, జూనియర్ లైన్‌మెన్ 1,260, అసిస్టెంట్ లైన్‌మెన్ 1,084, లైన్ మెన్ 22 పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని పేర్కొన్నారు. విద్యు త్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 8,770 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందితో విధులను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యుత్ శాఖలో ఏఈలు, లైన్‌మెన్ల కొరత లేకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లో-వోల్టేజ్ సమస్యలు లేకుండా, నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందించాల న్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొ న్నారు. ఆ లక్ష్యానికి అనుగుణంగానే ఇంధన శాఖ పక్కా ప్రణాళి కతో ముందుకు సాగుతోందని పునరుద్ఘాటించారు. విద్యుత్ లోడ్ ఆధారంగా అవసరమైన చోట కొత్త సబ్‌స్టేషన్లను మంజూరు చేస్తున్నామని, అదేవిధంగా ఎలక్ట్రికల్ డీఈ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని శాసనసభలో సభ్యులకు మంత్రి గొట్టిపాటి వివరించారు.

**22,30,730 ఉచిత వ్యవసాయ కనెక్షన్లు**

రాష్ట్రవ్యాప్తంగా 22,30,703 ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్ష న్లు ఉన్నాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అసెంబ్లీలో ప్రక టించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు సమాధా నం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ తో పాటు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై వివరాలు వెల్లడించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు డిస్కంల పరిధిలో 1,02,538 కొత్త ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నా రు. అయితే మరో 46 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపిన మంత్రి గొట్టిపాటి.. వచ్చే వ్యవసాయ సీజ న్ నాటికి పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లను కూడా మంజూరు చేస్తామ ని మంత్రి హామీ ఇచ్చారు.

**2025-26 ఉచిత విద్యుత్‌కు రూ.839.44 కోట్ల ఖర్చు**

రైతులకు ఉచిత విద్యుత్ అందించే దుకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో మూడు డిస్కంల పరిధిలో రూ.839.44 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలో ఇప్పటివరకు 2,61,481 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్రాజె క్టుల అమలుతో విద్యుత్ కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 1059 కోట్లు ఆదా అవుతుందని పేర్కొన్నారు.

**11 కేవీ లైన్ల దగ్గర సోలార్ పవర్ ప్లాంట్లు**

11 కేవీ లైన్ల దగ్గర సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నా మని, దీని ద్వారా వినియోగదారులకు 25 ఏళ్ల పాటు ఒకే విధమైన టారిఫ్‌తో విద్యుత్ అందించవచ్చని తెలిపారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్రాజెక్టుల కోసం భూ సేకరణ జరుగుతోందని, 1035 మెగావాట్ల సామర్థ్యానికి టెండర్లు పిలిచినట్లు వెల్లడించారు. రాబోయే మే నెల నుంచి సోలార్ ప్లాంట్ల నిర్మాణ పనులు ప్రారం భమవుతాయని మంత్రి స్పష్టం చేశారు. 2028-30 నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్లాంట్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే రైతులకు ఉదయం వేళల్లోనే 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించగలమని చెప్పారు. గృహ, పారిశ్రామిక, వ్యాపార వర్గాలతో పాటు రైతులకు కూడా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడమే తెలిపారు.

# క్రైస్తవ ఆస్తులు ప్రభుత్వ పరిధిలోకి రావు

- అక్రమాలు ప్రభుత్వ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం
- క్రిస్టియన్ భవన్‌కు జగన్ రూపాయి ఖర్చు చేయలేదు
- దానిని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మైనారిటీ మంత్రి ఫరూక్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో క్రైస్తవ ఆస్తులు ప్రభుత్వ పరిధిలోకి రావని, అయితే ఆక్రమణలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ప్రభుత్వ దృష్టికి తెస్తే అమలులో ఉన్న చట్టాలమేరకు జిల్లా కలెక్టర్లు, ఇతర సంబంధిత అధికారులతో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు. క్రైస్తవ సంస్థల నుంచి వ్యతిరేకత వచ్చిన తర్వాత క్రైస్తవ ఆస్తులపై ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఫిర్యాదులు వస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. జెరూసలేం యాత్రకు సంబంధించిన ప్రశ్నకు మంత్రి ఫరూక్ సమాధానం ఇస్తూ ఇజ్రాయిల్‌లో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల ఇక్కడి నుంచి అక్కడికి యాత్రికులను పంపే పరిస్థితి ప్రస్తు తం లేదన్నారు. క్రిస్టియన్ భవన్ నిర్మాణం కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి, రూ.20 కోట్లు నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ క్రిస్టియన్ భవన నిర్మాణం కోసం ఒక్క రూపాయి కూడా ఐదేళ్లలో ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. క్రిస్టియన్ అని జగన్ చెప్పుకుంటాడని.. కాదేమోననుకుంటు న్నా అని వ్యాఖ్యానించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరులో క్రిస్టియన్ భవన్, కడపలో హజ్ హౌస్‌ల నిర్మాణం చేపడితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని పూర్తి చేసే బాధ్యత విస్మ రించాడని ధ్వజమెత్తారు. 2014-2019లో చర్చిలకు రూ. 90 కోట్లు ఇవ్వడం జరిగిందని, అయితే 2019 -2024లో కేవలం రూ.4.12 కోట్లు జగన్ ఇచ్చారన్నారు. దీన్ని బట్టి క్రైస్తవుల పట్ల ఎవరికి అభిమానం ఉందో స్పష్టం అవుతుందని పేర్కొన్నారు. మన ప్రభుత్వం-మన బాధ్యతగా భావించి క్రిస్టియన్ భవన్ నిర్మాణం పూర్తికి కట్టుబడి ఉందని, పూర్తి చేస్తామని మంత్రి ఫరూక్ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో పేర్కొన్నారు.

# పరీక్షల భయం పోగొట్టాలి

- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి
- గురుకులాల ఇంటర్ విద్యార్థులతో కాన్ఫరెన్స్
- జేఈఈ మెయిన్స్‌కు అర్హత సాధించిన
- 161 మందికి అభినందనలు



అమరావతి (చైతన్యరథం): పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్ష లు రాయాలని విద్యార్థులకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. ఇంటర్ పరీక్షల నేపథ్యంలో గురువారం తాడేపల్లిలోని APSWREIS కార్యాలయంలో అంబేద్కర్ గురుకులాల ఇంటర్ విద్యార్థులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన మంత్రి పరీక్షల పట్ల భయం పోగొట్టేలా విద్యార్థుల్లో ధైర్యం నింపారు. ఒత్తిడికి గురికాకుండా ప్రశాం తంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అనం తరం జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన 161 మంది విద్యార్థులను అభినందించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అంబేద్కర్ గురుకులాల విద్యార్థులు 161 మంది జేఈఈ మెయిన్స్‌కి అర్హత సాధించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహం వల్లే గతేడాది కంటే 3 మూడు రెట్లు ఎక్కువ మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌కు అర్హత సాధించారని తెలిపారు. గతేడాది ఐఐటీ, నీట్‌లో సీట్లు సాధించిన 57 మంది విద్యార్థు లకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహం అందించా మని తెలిపారు. పేద పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చు నైనా భరించి వారిని అన్ని విధాల ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో APSWREIS ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు

## ఏర్పాట్లను పరిశీలించిన శాప్ చైర్మన్ రవినాయుడు

విజయవాడ (చైతన్యరథం): నగరంలో ఫిబ్రవరి 24, 25, 26 తేదీలలో నిర్వహించనున్న లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్-2026 సంద ర్భంగా గురువారం శాప్‌చైర్మన్ రవినాయుడు ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీ లించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై సంబంధిత అధికా రులతో మాట్లాడుతూ క్రీడా మైదానాల సిద్ధత, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఏర్పాట్లు, స్టేజ్ (వేదిక) సన్నాహాలు, మౌలిక వసతులు, ఇతర సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే గ్రీన్ రూమ్, తాగునీటి వసతులు, పారిశుద్ధ్య చర్యలు, వైద్య సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్‌కు సంబంధించిన అన్ని పను లను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు, నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రెండు దశల్లో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్

- పీపీపీ విధానంలో నిర్మాణానికి చర్యలు
- మొదటి దశ డీపీఆర్ సిద్ధం చేశాం
- ఆరు నెలల్లో భూసేకరణ పూర్తి చేస్తాం
- రాజధానిలో ట్రంక్ రోడ్లు, మౌలిక సౌకర్యాలకు
- రూ.40,847 కోట్లు..ఏప్రిల్ 2027కి పూర్తి

అమరావతి (చైతన్యరథం): అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డును పీపీపీ విధానంలో రెండు దశల్లో పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామ ని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. అలాగే అమరావతిలో ట్రంక్ రోడ్ల నిర్మాణాలను ఏప్రిల్ 2027 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమా ధానం ఇచ్చారు. ఐఆర్‌ఆర్‌తో పాటు అమరావతిలో మౌళిక వసతు ల కల్పనపై ప్రభుత్వం ఎలా ముందుకెళు తుందనేది మంత్రి స్పష్టత ఇచ్చారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డుకు ల్యాండ్ పూలింగ్‌తో పాటు భూసేకరణ ద్వారా భూమిని సేకరిస్తున్నామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డును పీపీపీ విధానంలో నిర్మిస్తామని



తెలిపారు. భూసేకర ణ పూర్తయిన తర్వాత అభివృద్ధి కోసం కనీసం 24 నుంచి 30 నెలల సమయం పడుతుందని చెప్పారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో 96.2 కి.మీ పొడవు, 75 మీటర్ల వెడల్పుతో మొత్తం 8 వరుసల రోడ్డు నిర్మాణానికి డిజైన్ చేశామని వివరించారు. రెండు ఫేజ్ లలో నిర్మాణం చేస్తామని తెలిపారు. మొదటి దశలో కేతన కొండ నుంచి నున్న వరకూ..అలాగే రెండో దశలో నున్న నుంచి కేతన కొండ వరకు రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. మొదటి దశలో 67.6 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ఇన్నర్ రింగ్ రోడ్డు గుంటూరు జిల్లాలో 14, పల్నాడు జిల్లాలో 3,, కృష్ణా జిల్లాలో 6, ఎన్టీఆర్ జిల్లాలో 3 గ్రామాలు కలిపి మొత్తంగా 26 గ్రామాల ద్వారా నిర్మాణం జరుగుతుందని సభలో చెప్పారు. ఇప్పటికే మొదటి దశ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం కాగా..ఆరు నెలల్లో భూసేకరణ పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి చెప్పారు. మరోవైపు రాజధానిలోని ట్రంక్ రోడ్లు, మౌలిక సదుపాయాల కోసం ఏడీబీ, ప్రపంచ బ్యాంకు, హడ్కో, నాబార్డ్ వంటి వివిధ సంస్థల ద్వారా రూ.40,847 కోట్లు సమ కూర్చినట్లు తెలిపారు రాజధానిలోని ట్రంక్ రోడ్స్ ఏప్రిల్ 2027కి పూర్తి చేసేందుకు ప్రణాళిక చేశామని చెప్పారు. రాజధానిలో 55ట్రంక్ రోడ్స్ నిర్మాణం చేస్తామని..వీటిలో 45 ట్రంక్ రోడ్లకు రూ.18,779 కోట్లతో టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించినట్లు తెలిపారు..ట్రంక్ రోడ్లు, లేఅవుట్ రోడ్లు, బిల్డింగ్స్‌కు రూ.6,229 కోట్లు ఇప్పటికే నిర్మాణ సంస్థలకు చెల్లించామని, 2027 మార్చి నాటికి ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు.

# ‘అసెంబ్లీ’ ఆవరణలో చేనేత సొబగులు

- 12 స్టాళ్లను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- కొనుగోలు చేసిన డిప్యూటీ స్పీకర్, ప్రజాప్రతినిధులు
- స్టాళ్ల ఏర్పాటుతో నేతన్నలకు ఆర్థిక భరోసా
- రూ.10 లక్షల చేనేత వస్త్రాల అమ్మకం
- తొలిరోజే బోణీ అదిరిందన్న మంత్రి సవిత
- చేనేత వస్త్రాల కొనుగోలుకు విశేష స్పందన

అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 20 నెలలుగా నేతన్నల అభ్యున్నతికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే..మరో వైపు చేనేత వస్త్రాల విక్రయాలు పెంచేలా విస్తృతంగా మార్కెటింగ్ సౌకర్యాల కల్పనకు కృషి చేస్తోంది. వేడుకలు, పండుగల పేరుతో ఎగ్జిబిషన్లు, బజార్లు నిర్వహిస్తూ నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగి స్తోంది. దీనిలో భాగంగా ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అమరావతి అసెంబ్లీ ఆవరణలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో 12 చేనేత స్టాళ్లను గురువారం ఏర్పాటు చేసింది. ఈ స్టాళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన, ప్రపంచ గుర్తింపు పొందిన చేనేత దుస్తుల విక్రయాలను ప్రారంభించింది. వాటిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఆయన వెంట డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, చేనేత, జౌళి శాఖ మంత్రి



ఎస్.సవిత సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. అనంతరం వారు చేనేత క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి చేనేతలకు అండగా నిలుస్తోం దన్నారు.

త్వరలోనే నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయబోతున్నారని తెలిపారు. చేనేత దుస్తుల అమ్మకాలు పెంచేలా స్టాళ్లు ఏర్పాటు చేయడానికి అనుమతిచ్చిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. చేనేత దుస్తులు ధరిస్తూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ క్యాడర్‌కు రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షిం చారు. అందువల్ల అమ్మకాలు పెరిగి నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించిన వారిమవుతామని పేర్కొన్నారు.

**చేనేత దుస్తుల కొనుగోలుకు విశేష స్పందన**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పొందూరు షర్ట్‌లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను ఈ స్టాళ్లలో అమ్మకానికి పెట్టారు. వాటితో పాటు లుంగీలు, టవళ్లు, దుప్పట్లు, ఇతర చేనేత వస్త్రాలను సైతం విక్రయానికి పెట్టారు. ఆకర్షణీయమైన రంగుల్లో ఉన్న చేనేత చీరలు, షర్ట్‌లు కొనుగోలుకు మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, వారి అనుచరులు, అధికారులు ఆసక్తి చూపా రు. అసెంబ్లీ, సచివాలయ ఉద్యోగులు సైతం చేనేత దుస్తుల కొను గోలు చేశారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యరాణి, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చీర లు, షర్ట్ మెటీరియళ్లు కొనుగోలు చేశారు. చేనేత వస్త్రాల కొనుగోలుకు విశేష స్పందన లభించడంతో నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు.

**తొలిరోజు బోణీ అదిరింది..**

కొందరు ఎమ్మెల్యేలు రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల విలువ చేసే చీరలు కొనుగోలు చేశారు. తొలిరోజు రూ.10 లక్షల వరకూ అమ్మకాలు జరిగినట్లు మంత్రి ఎస్.సవిత తెలిపారు. మొదటిరోజు భోణి అదిరిందని, మరో ఆరో రోజుల పాటు ఈ స్టాళ్లు నిర్వహించ నున్నామని మంత్రి వెల్లడించారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించ డం, నేతన్నల శ్రమకు తగిన గుర్తింపునివ్వడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం మరియు ఉత్పత్తుల ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, వివిధ జిల్లాలకు చెందిన నేతన్నలు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ రంగ పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

- సమస్యల పరిష్కారానికి “కార్పొరేట్ మిత్ర”
- తగిన ప్రతిపాదనలతో ముందుకురావాలి
- ఇతర రాష్ట్రాల్లో విధానాలపై అధ్యయనం
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- ఏపీ ఛాంబర్ సభ్యులతో సమావేశం

అమరావతి(చైతన్యరథం): ఇంజనీరింగ్ రంగ పరిశ్రమల అభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పారిశ్రామిక వర్గాలకు ఎదురవుతున్న సమస్యలు, ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నామని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్ర మలు(ఎంఎస్ఎంఈ), సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ సభ్యులతో వెలగపూడి సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమావేశమయ్యారు. ఇంజనీరింగ్ రంగ పరి శ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, ఉత్పత్తి ప్రమాణీకరణ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గుర్తించిన



పారిశ్రామిక వాడల్లో సరైన పన్ను విధింపు కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని రూపొందించడం, ముడిసరుకు సరఫరా కోసం ఎన్ఎస్ఐసీ సేవల ను వినియోగించుకోవడం, సీజీటీఎంసీఈ పథకం కింద మరిన్ని ఎంఎస్ఎంఈ రుణాలకు గ్యారెంటీ కల్పించడం, చిన్న పరిశ్రమ లకు నగదు లభ్యత కోసం టీఆర్ఈడీఎస్ (ట్రేడ్ రిసీవబుల్ డిస్కౌంటింగ్ సిస్టమ్) అమలును వేగవంతం చేయడం, ఏపీసీపీ డీసీఎల్ అమలు చేస్తున్న విద్యుత్ టారిఫ్ సమస్యలను పరిష్కరిం చడం, ఇంజనీరింగ్ రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల పెంపు, ఉత్పత్తుల సేకరణ ధరలపై చర్చించారు. దీనిపై స్పందిం చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సభ్యులకు పలు సూచనలు చేశా రు. ఇతర రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈ విద్యుత్ టారిఫ్, ప్రాపర్టీ టాక్స్ విధింపులో ఉన్న అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేసి తగు పరిష్కారాన్ని కనుగొంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన విధంగా ఎంఎస్ఎంఈలకు ఎదురయ్యే సమస్యలను స్టేక్ హోల్డర్ల భాగస్వామ్యంతో పరిష్కరించడానికి, వారికి అండగా ఉండటానికి “కార్పొరేట్ మిత్ర” ఏర్పాటుపై తగిన ప్రతిపాదనలతో రావాలని మంత్రి ఛాంబర్స్ సభ్యులకు సూచించా రు. ఈ సమావేశంలో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్‌రావు, బి.రాజశేఖర్, బయన వెంకటరావు, ఆర్.వి.సుబ్బారావు, గద్దె విజయ్‌కుమార్, వెలగపూడి సాంబశివ రావు, గుర్జీత్‌సింగ్ సాహ్ని, కె.వి.సుబ్రహ్మణ్యం, మోహన్‌పాటి సెంతుర్, జి.వకాలరావు, గుడివాడ జయకుమార్, కోనేరు విశ్వప్ర సాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లే లక్ష్యం



రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌తో బీసీలకు మేలు

- ఏకసభ్య కమిషన్‌గా రాజీవ్ రంజన్ మిశ్రా
- నియామకంపై చంద్రబాబుకు ధన్యవాదాలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమ ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే మాజీ ఐఎఎస్ అధికారి రాజీవ్‌రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికే పరిమితం చేసింద న్నారు. దీనివల్ల బీసీలు ఎన్నో పదవులు కోల్పోయారన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలు చేస్తామని ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. దీనిలో భాగంగా దీనిలో భాగంగానే మాజీ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్‌మిశ్రా నేతృ త్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించిందని తెలిపారు.

ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నామని తెలిపారు. నా బీసీలు అంటూ వెనుకబడిన కులాలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కోత విధించి సమాజంలో సగ భాగమైన వెనుకబడి వర్గాల వారిని రాజ్యాధికారానికి దూరం చేశారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఆది నుంచి బీసీల పక్షపాతి అని తెలిపారు. బీసీలకు జరిగిన ద్రోహాన్ని గుర్తించి అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అందజేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్‌ను నియమించినట్లు చెప్పారు.

ఏపీలో ఎస్సీ వర్గీకరణంపై నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా విజయవంతమైన పాత్ర పోషించిందని తెలిపారు. రాజీవ్ రంజాన్ మిశ్రా సమర్థత గుర్తించిన సీఎం చంద్రబాబు.. ఆయన నేతృత్వంలో డెడికేటెట్ కమిషన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కమిషన్ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కమిషన్ నియమించినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. డెడికేటెట్ కమిషన్ నియామకంపై బీసీ సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్‌కు, మంత్రులు లోకేశ్, సవితకు కృతజ్ఞతలు తెలిపారు.

# హిందూపురంలో బాలయ్య పర్యటన

### అభివృద్ధి పనులకు శ్రీకారం - ఆర్వో వాటర్ ప్లాంట్ల ప్రారంభం



హిందూపురం (చైతన్యరథం): నియోజకవర్గంలో గురువారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ముందుగా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఏపీటీఎస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆరు ఆర్వో వాటర్ ప్లాంట్ల ను ప్రారంభించారు. ముద్దిరెడ్డిపల్లి, వ్యవసాయ మార్కెట్‌లో వాటిని ఏర్పాటు చేశారు. ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆయన వెంట ఉన్నారు. గతంలో కూడా హిందూపురం నియోజకవర్గంలో మన్నవ పలు చోట్ల ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు, సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మె ల్యే నందమూరి బాలకృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని, ముఖ్యం గా ప్రజల ఆరోగ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. హిందూపురం ప్రజ ల తాగునీటి కష్టాలను తొలగిస్తూ అపర భగీరథుడిగా బాలకృష్ణ నిలుస్తున్నారని ప్రశంసించారు. హిందూపురం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు..అందుకే ప్రతి ఎన్నికకు మెజారిటీ పెరుగుతోందని పేర్కొన్నారు. హిందూపురం నియోజ కవర్గంలో ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడంలో చూపిన చొరవకు మన్నవ మోహనకృష్ణను బాలకృష్ణ అభినందించారు. తొలుత లేపాక్షి మండలం మనేంపల్లిలో రూ.2.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఇటీవల హంద్రీనీవాతో నియోజకవర్గంలో చెరువులు నింపిన నేపథ్యంలో బాలయ్యకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# తప్పులు చేసి 'హెరిటేజ్'పై తప్పుడు ఆరోపణలు!

నిజం గడప దాటకముందే అబద్ధం ఊరు చుట్టేస్తుందన్నట్లు ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి అట్లాగే వుంది. నోటికి వచ్చిన అబద్ధాలు ఆడటం, ఆరోపణలు చెయ్యడం జగన్ అండ్ కో కి వెన్నతో పెట్టిన విద్య. గత ఐదేళ్ల టీటీడీలో ఎన్నో ఘోరాతి ఘోరాలు, మరెన్నో పాపిష్టి పనులకు తెగబడిన జగన్ అండ్ కో ఇప్పుడు తాము ఏదో పవిత్రులం అయినట్టు జగన్నాటకాలు ఆడుతున్నారు. శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో తాము చేసిన మహా పాపం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు బరితెగించి హెరిటేజ్ సంస్థపై అసంబద్ధమైన ఆరోపణలు చేస్తున్నారు. ఇందాపూర్ డెయిరీ పేరుతో టీటీడీకి హెరిటేజ్ సంస్థ నెయ్యి సరఫరా చేసిందని వైసీపీ నాయకులు విషం కక్కుతున్నారు. తాము డిఫెన్సులో పడినప్పుడల్లా హెరిటేజ్‌పై ఆధారాలు లేకుండా నిందారోపణలు చేయడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారింది. అసలు హెరిటేజ్ సంస్థకు, తిరుపతి లడ్డూకి సంబంధం ఏమిటి? మహారాష్ట్రకు చెందిన ఇందాపూర్ డెయిరీ, బోలెబాబా డెయిరీ సంస్థలతో హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎటువంటి సంబంధం లేదని హెరిటేజ్ సంస్థ స్పష్టంగా వెల్లడించింది. టీటీడీకి నెయ్యి సరఫరా చేసిన ఇందాపూర్ డెయిరీ హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా పని చేస్తోందని... వారి మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయని జగన్ అండ్ కో ఆరోపణలు చేస్తున్నారు. గతంలో తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో హెరిటేజ్ హస్తం ఉందని వారు వాదిస్తున్నారు. ఇందాపూర్ డెయిరీ ఒక స్వతంత్ర ప్రైవేట్ సంస్థ అని, అది హెరిటేజ్ యూనిట్ కాదని ఆ సంస్థ స్పష్టం చేసింది. తాము కొన్ని సంస్థల నుంచి పనీర్, చీజ్ వంటి ఉత్పత్తులను కాంట్రాక్ట్ మాన్యు ఫ్యాక్చరింగ్ చేయించుకుంటాం తప్ప... ఇందాపూర్ నుంచి ఎప్పుడూ నెయ్యి కొనుగోలు చేయలేదని వెల్లడించింది.

దశాబ్దాల చరిత్ర వున్న హెరిటేజ్ సంస్థ చట్టబద్ధంగా నడుస్తూ పారదర్శక విధానాలతో పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రశంసలు అందుకుని గుర్తింపు పొందింది. పూర్తిస్థాయిలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ దేశంలోనే ప్రీమియం బ్రాండ్‌గా గుర్తింపు పొందిన హెరిటేజ్ సంస్థ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆ సంస్థ ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరించడం బాధ్యతా రాహిత్యం. ఇందాపూర్ డెయిరీతో ఎటువంటి సంబంధం లేకపోయినా 2014-19 మధ్య ఆ సంస్థ పేరుతో హెరిటేజ్ టీడీడీకి నెయ్యి సరఫరా చేసిందంటూ తప్పుడు ఆరోపణలు చెయ్యడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలకు సంబంధించి ఎటువంటి అధికారిక ఆధారాలు కానీ డాక్యుమెంట్లు ఇంతవరకు బయటపెట్టలేదు. హెరిటేజ్ సంస్థపై చేస్తున్న ఆరోపణలు దురుద్దేశపూర్వకమైనవే. రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. హెరిటేజ్ సంస్థకు సీఎం చంద్రబాబు కుటుంబంతో ఉన్న సంబంధం కారణంగానే, రాజకీయంగా బురద చల్లడానికి ఇందాపూర్ ప్రచారాన్ని తెరపైకి తెచ్చారు. ఒకవేళ హెరిటేజ్ నిజంగానే నెయ్యి సరఫరా చేసి ఉంటే దానికి సంబంధించిన అధికారిక ఇన్వాయిస్‌లు లేదా ఆర్డర్ కాపీలు ఎందుకు బయటపెట్టడం లేదు?

హెరిటేజ్ సంస్థ దశాబ్దాలుగా డెయిరీ రంగంలో ఉంది. నాణ్యత విషయంలో రాజీలేని చరిత్ర హెరిటేజ్‌ది. కేవలం లాభాల కోసం నాణ్యత లేని వస్తువులను కొని సరఫరా చేసే అవసరం ఆ సంస్థకు లేదు. హెరిటేజ్ తన నాణ్యతా ప్రమాణాల దృష్ట్యా అటువంటి తక్కువ ధరల టెండర్లలో పాల్గొనలేదు. కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు తేలిన ఏ ఆర్డర్ కాపీలోనూ హెరిటేజ్ పేరు లేదు. ఇందాపూర్ డెయిరీ పేరును హెరిటేజ్‌కు ముడిపెట్టడం ద్వారా ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. ఒకవేళ హెరిటేజ్ నెయ్యి కొనుగోలు చేసి ఉంటే దానికి సంబంధించిన బిల్లులు, రికార్డులు ఉండాలి. అవేవీ లేకుండా కేవలం అబద్దాలతో ఆరోపణలు చేయడం దురుద్దేశ్యంతోనే తప్ప మరొకటి కాదు. దశాబ్దాల చరిత్ర ఉన్న హెరిటేజ్ సంస్థ తన బ్రాండ్ విలువను దెబ్బతీసుకొనేలా ఇతర చిన్న సంస్థల నుంచి నాణ్యత లేని నెయ్యిని సేకరించి పంపిణీ చేయాల్సిన అవసరం లేదు. నెయ్యి కొనుగోలుకు సంబంధంలేని హెరిటేజ్‌పై ఆరోపణలు చేయడం ద్వారా కల్తీ నెయ్యి విచారణని పక్కదారి పట్టించాలని చూస్తున్నారు. వాస్తవాలను పరిశీలించిన వారికి ఎవరికైనా హెరిటేజ్‌పై చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని అర్థం అవుతాయి.

హెరిటేజ్ సంస్థకు సొంతంగా అత్యాధునిక ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. బయటి వ్యక్తుల నుంచి నాణ్యత లేని నెయ్యిని సేకరించి తన సంస్థ బ్రాండ్ ఇమేజ్‌ను మసక బార్చుకోదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ నెయ్యి కొనుగోలు కోసం రివర్స్ టెండరింగ్ నిర్వహించింది. హెరిటేజ్ వంటి నాణ్యమైన బ్రాండ్లు నాణ్యతకు ఇచ్చే ప్రాధాన్యత వల్ల ధరలు ఎక్కువగా ఉంటాయి. కానీ గత బోర్డు చాలా తక్కువ ధరకు ఎల్ 1 బిడ్డర్లకు టెండర్లు కట్టబెట్టింది. ఆ తక్కువ ధరలకు హెరిటేజ్ వంటి సంస్థలు నెయ్యి సరఫరా చేయడం అసాధ్యం. ఆధారాలు లేని ఆరోపణలు చేయడం వల్ల ఒక ప్రతిష్టాత్మక సంస్థకే కాకుండా, కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్లను రాజకీయాల్లోకి లాగినట్లు అయింది.

హెరిటేజ్‌పై జగన్ అండ్ కో చేస్తున్న ఆరోపణలకు ఎటువంటి ఆధారాలేవు. తాము చేసిన మహాపాతకాలు పశ్చాత్తాపం పడాల్సింది పోయి, తమ పాపాలను హెరిటేజ్ సంస్థకి చుట్టాలని చూస్తున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీపై సమాధానం చెప్పలేక పనిగట్టుకుని హెరిటేజ్ సంస్థపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. హెరిటేజ్‌పై చేస్తున్న తప్పుడు ఆరోపణలు రాజకీయ ప్రయోజనం కోసమే తప్ప, అందులో వాస్తవాలు ఉన్నట్లు ఎక్కడా కనిపించడం లేదని ప్రజలే అంటున్నారు.

దశాబ్దాలుగా పాడి పరిశ్రమలో తనకంటూ ఒక గుర్తింపు పొందిన సంస్థపై, కేవలం చంద్రబాబు కుటుంబానికి చెందినదనే కారణంతో ఇటువంటి దౌర్భాగ్య విమర్శలు, ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. ఆరోపణల్లో నిజం ఉంటే చట్టపరమైన ఆధారాలతో నిరూపించాలి తప్ప, కేవలం రాజకీయం కోసం అసంబద్ధమైన విమర్శలు చేయడం వల్ల రాజకీయ విలువలు పతనం అవుతాయే తప్ప సాధించేదేమీ ఉండదని గ్రహించాలి.

- నీరుకొండ ప్రసాద్

# శాసనసభ పర్యటనకు నూజివీడు విద్యార్థులు

- ఆప్యాయంగా ఆహ్వానించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న పార్థసారథి, సవిత
- విద్య, క్రీడల్లో బాగా రాణించాలని సూచన
- పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే ఆర్థిక సాయం చేస్తానని మంత్రి పార్థసారథి హామీ
- ఐఐటీ ర్యాంకులు సాధించిన వారికి పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం ఇస్తానని భరోసా

అమరావతి (చైతన్యరథం): శాసనసభ వ్యవహారాలను పరిశీలించి, అవగాహన పొందేందుకు గురువారం ఉదయం నూజివీడు నియోజకవర్గం నుంచి 40 మంది విద్యార్థులు వచ్చారు. వీఐపీ గ్యాలరీలో ఉండి పరిశీలించి బయటకు వచ్చిన వారితో గృహ నిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సరదాగా ముచ్చటించారు. విద్యార్థులతో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.... 'విద్యార్థి దశలోనే శాసన వ్యవస్థపై అవగాహన పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఈ అవకాశాన్ని అందిస్తోంది. రాష్ట్ర సంక్షేమం కోసం ప్రభుత్వం చట్టాలు ఎలా చేస్తుంది? ప్రజా సమస్యలపై ఎలాంటి చర్చలు నడుస్తాయి... ప్రజల హక్కులు, చట్టాలపై ఎలాంటి చర్చలు జరుగుతాయి అనే ప్రతి అంశాన్నీ విద్యార్థులు గమనించి అవగాహన పొందాలి' అనేది దీని ఉద్దేశ్యమన్నారు. విద్యార్థి దశలో వీటిపై అవగాహన కలిగి ఉంటే... ఆసక్తి ఉన్నవారు భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ మరింత ఉత్తమంగా చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. రాజకీయాల్లోకి కొత్త తరం రావాలంటే ఇది ఒక మంచి ప్రయత్నం అన్నారు.

పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే ప్రోత్సాహకాలు: నూజివీడు నియోజకవర్గంలో పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబరిస్తే మొదటి ఐదుగురికి కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.25వేలు, రెండో స్థానంలో నిలిస్తే రూ.15వేలు, మూడవ స్థానంలో నిలిస్తే రూ.10వేలు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచిన వారికి రూ.5వేలు చొప్పున నగదు పారితోషికాలు ఇస్తామన్నారు. ఐఐటీ ర్యాంకులు సాధించిన ఎస్టీ విద్యార్థులకు లక్ష రూపాయలు, ఎస్సీ విద్యా ర్థులకు రూ.75వేలు, బీసీ విద్యార్థులకు రూ.50వేలు, ఓసీ విద్యార్థులకు రూ.25వేలు



చొప్పున ఇస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. పదో తరగతి విద్యార్థులు వీటిని దృష్టిలో పెట్టుకుని బాగా చదవాలని కోరారు.

**మూడు నెలలు నారా లోకేష్ 'విద్యామృతం':**

'నూజివీడు నియోజకవర్గంలో పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు మూడు నెలల ముందు నుంచి కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు తరపున ప్రతిరోజూ సాయంత్రం పాఠశాలల్లో "నారా లోకేష్ విద్యామృతం" పేరుతో పౌష్టికాహారాన్ని స్నాక్స్ రూపంలో అందిస్తాం. బాగా కష్టపడి చదివే విద్యార్థులకు మరింత శక్తి ఉండాలనే సదుద్దేశంతో నా సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాను. ప్రతి అవకకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. విద్యలో రాణించాలి' అని మంత్రి పార్థసారథి విద్యార్థులకు సూచించారు.

**విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: మంత్రి సవిత**

శాసనసభకు వచ్చిన నూజివీడు విద్యార్థులతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కాసేపు సరదాగా ముచ్చటించారు. ఎలా చదువుతున్నారని అడిగారు. బాగా చదువుతున్నాం అని చెప్పిన విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ బాగా రాణించాలని సూచించారు. భవిష్యత్తులో క్రీడా రంగంలోనూ చాలా మంచి అవకాశాలు వస్తాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. ఏ సబ్జెక్టుపై బాగా మక్కువ ఉందో దానిపై శ్రద్ధ పెట్టి చదవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో మంత్రులు పార్థసారథి, సవితమ్మ ఫొటోలు దిగారు.



## అసెంబ్లీ ప్రాంగణంలో భావి భారత పౌరుల సందడి

*అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో గురువారం భావి భారత పౌరుల సందడి నెలకొంది. చట్టసభల పనితీరు, ప్రజాస్వామ్య విలువలు, చట్టాల రూపకల్పనపై ప్రత్యక్ష అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మంది విద్యార్థులు సభను సందర్శించారు. గత ఏడు రోజుల్లో దాదాపు 1500 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించడం విశేషం. సభ విరామ సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి హోం మంత్రి అనిత చిన్నారులతో ముచ్చటించారు. విద్యార్థుల కళ్లలో కనిపించిన కుతూహలం, దేశంపట్ల వారికి ఉన్న బాధ్యతాయుతమైన ఆలోచనలు ఎంతో ముచ్చట కలిగించాయని మంత్రి అనిత తెలిపారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థపై భావితరానికి గౌరవం పెంపొందించేలా ఇలాంటి విజ్ఞాన యాత్రలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు.*

# పేదల భూములపై వైసీపీ గద్దల కన్ను

- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు
- రీ-సర్వేలో తండ్రి భూమిని కాజేసిన కుమార్తె
- రెవెన్యూ అధికారుల రికార్డుల మాయాజాలం..
- పట్టా భూమిని సర్కారు భూమిగా మార్చేశారు
- అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి, పనబాక లక్ష్మి
- కూరాకల, పొందర కార్పొరేషన్ చైర్మన్ నర్సింహులు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం రవాణా శాఖ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టీటీడీ మెంబర్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ఏపీ కూరాకల, పొందర కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులు అర్జీలు స్వీకరించారు. తిరుపతి జిల్లా దక్కిలి మండలం డి.ఉప్పరపల్లి గ్రామానికి చెందిన భాస్కర్‌నాయుడు వైసీపీ నేతల భూముల ఆక్రమణ యత్నంపై ఫిర్యాదు చేశారు. తమ గ్రామంలో 1995 నుంచి సుమారు 40 ఎస్టీ కుటుంబాలు, 35 ఎస్సీ కుటుం బాలు సుమారు 100 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నాయి. కుటుంబానికి ఒక ఎకరం చొప్పున వర్షాధారంగా సాగు చేసుకుం టూ జీవనోపాధి పొందుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాం నుంచి ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకులు ఈ పేద కుటుంబా లను భూముల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. మూడు దశాబ్దా లుగా సాగులో ఉన్న భూములను లాక్కోవాలని చూస్తున్నారు. ఈ సమస్యను దక్కిలి మండల తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాం. కానీ ఆయన తమకు న్యాయం చేయాల్సింది పోయి వైసీపీ నాయకులు చెప్పినట్లుగా వింటూ తమపై ఒత్తిడి తెస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**కూతురు ఇంటి నుంచి వెళ్లగొట్టిందని తండ్రి ఆవేదన**

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామాని కి చెందిన రెడ్డి తాతయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన భార్య చనిపోయిన తర్వాత తన పెద్ద కుమార్తె అయిన పోతల లక్ష్మి వద్ద ఉంటున్నాను. తనకు తమ గ్రామంలో సర్వే నెం.65-1ఏలో 1.85 ఎకరాల భూమి ఉంది. ఇదే తనకు ఏకైక జీవనాధారం. ఇటీవలే ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే సమయాన్ని ఆసరా గా చేసుకున్న పెద్ద కుమార్తె, తనకు తెలియకుండా తనను నమ్మిం చి సంతకాలు తీసుకుని సదరు 1.85 ఎకరాల భూమిని తన పేరు మీద మార్పు చేసుకుంది. భూమి తన పేరు మీదకు మారిన వెంట నే తండ్రిని అని కనికరించకుండా ఇంటి నుంచి వెళ్లగొట్టింది. ప్రస్తుతం తన చిన్న కుమార్తె వద్ద ఆశ్రయం పొందుతున్నాను. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి తనకు



ఇప్పించాల్సిందిగా కోరాడు.

**గత ప్రభుత్వంలో భూ మాయాజాలం**

వైఎస్ఆర్ కడప జిల్లా చెన్నూరు మండలం రుద్రభారతి పేటకు చెందిన బాపనపల్లి సాంబశివయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ పరిధిలో సర్వే నెం. 125 లో గల 1.92 ఎకరాల భూమి ఉంది. 2019 వరకు రికార్డులు సక్రమంగానే ఉన్నప్పటికీ, ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వ హయాంలో అడంగల్‌లో 'జూయి పట్టా' 'కోర్టు ఆర్డర్' అనే పదాలను తొలగించి ఆ భూమిని ప్రభుత్వ భూమిగా చూపిస్తూ ఆన్‌లైన్ నుంచి తొలగించారు. గతంలో ఉన్న 'కొనుగోలు' అనే పదాన్ని తొలగించి, 'రీసన్ ఆన్ ఇయర్ 2013'అని మార్పు చేయడం వల్ల బ్యాంకు నుంచి లోన్ పొందే అవకాశం లేకుండా పోయింది. 1/4 ఫారం, 10(1)రికార్డులలో పేర్లను తొలగించి 'సంరికార్డు' అని తప్పుగా నమోదు చేసి ఆన్‌లైన్‌లో బ్లాక్ చేశారు.దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగ లేదు.వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**ఇనాం నెపంతో పాసుపుస్తకాలు రద్దుచేశారు**

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం ఓడూరు గ్రామానికి చెందిన దువ్వూరు కోటేశ్వర రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం.1లో 7.34 ఎకరాలు, సర్వే నెం.73లో 2.66 ఎకరాలు మొత్తం 10.00 ఎకరాల భూమి ని 2004లో విక్రయ పత్రం (దస్తావేజు నెం.2554/2004) ద్వారా కొనుగోలు చేశాను. ఇనాం భూమి' అనే నెపంతో అప్పట్లో చిల్లకూరు తహశీల్దారు పాసుపుస్తకాలను రద్దు చేశారు. హైకోర్టు లో పిటిషన్ వేయగా భూమిని తిరిగి తన పేరున నమోదు చేయా లని ఆదేశాలు ఇచ్చింది. అధికారులు జాప్యం చేస్తున్నారు. దీనివల్ల రిజిస్ట్రేషన్ శాఖలోని నిషేధిత భూముల జాబితా (22-ఏ) నుంచి ఈ భూమి తొలగింపునకు ఆటంకం కలుగుతోంది. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమ అగ్రిమెంట్లు**

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఎల్లూరు గ్రామానికి చెం దిన దువ్వూరు సుధాకర్ రెడ్డి, రాజలక్ష్మి, దేవారెడ్డి మణెమ్మ, మాధవి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం, తణుకుమాల రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 123-1లో మొత్తం 16.74 ఎకరాల పట్టా భూమిని 2008లో తాము విడివిడిగా కోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. 2012-13 కాలంలోనే తమకి తహశీల్దార్ కార్యాలయం నుంచి సబ్ డివిజన్ చేయబడిన పట్టాదారు పాసుపుస్తకాలు, 1-బీ, అడంగల్ ఆన్‌లైన్ పత్రాలు జారీ అయ్యాయి. రాఘవాపురం గ్రామానికి చెందిన కనుమూరు పిచ్చయ్య, బెల్లంకొండ అంకయ్య, ఇతర 17 మంది కలిసి, తమ సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమ అగ్రిమెంట్లు సృష్టించారు. వీటి ఆధారంగా అప్పటి సబ్ కలెక్టర్‌కు అర్జీ పెట్టుకోగా సదరు వివాదాన్ని జాయింట్ కలెక్టర్ కోర్టులో తేల్చుకోవాలని సూచించా రు. దీనిపై తాము కోర్టుకు వెళ్లగా సదరు భూమిపై తమకే పూర్తి హక్కులు ఉన్నాయని "భూ యజమాన్య డిక్లరేషన్" ఇచ్చింది. కోర్టు డిక్లరేషన్ ఇచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా నేటికీ రెవెన్యూ రికార్డులలో తమ పేర్లు పునరుద్ధరించబడలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**డబ్బు తీసుకుని మోసగించాడు**

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం చందోలు గ్రామానికి చెందిన రత్న ప్రసాద్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఖాజిపాలెం గ్రామంలో 'రామ రైస్ మిల్లు'ను లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నాను. మిల్లులో అవసరమైన మెషిన్ కోసం హైదరా బాద్‌కు చెందిన 'ఎస్ఎస్ ఎంటర్‌ప్రైజెస్' యజమాని సయ్యద్ సులేమాన్‌ను సంప్రదించాను. సదరు యజమాని మాటలు నమ్మి తేదీ 29-12-2023న రూ.4,00,000 బ్యాంకు ఖాతా ద్వారా బదిలీ చేశాను. డబ్బులు తీసుకున్న తర్వాత మెషిన్ పంపకుండా సయ్యద్ సులేమాన్ కాలయాపన చేస్తూ వచ్చారు. తన డబ్బులు తిరిగి ఇవ్వమని కోరగా సదరు వ్యక్తి నిరాకరిం చడమే కాకుండా తనను బెదిరిస్తున్నాడు. దీనిపై పోలీసు కేసు నమోదై నెలలు గడుస్తున్నా సయ్యద్ సులేమాన్ నుంచి ఎటువం టి స్పందన లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# 46 వేల వ్యవసాయ ఉచిత విద్యుత్ కనెక్షన్లు

**● ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అసెంబ్లీలో ప్రకటన**



అమరావతి / అనకాపల్లి (చైతన్యరథం): అన్నదాతల శ్రేయస్సే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రైతులకు ఆర్థిక భారం నుంచి ఉపశమనం కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 22,30,703 ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని అసెంబ్లీ సాక్షిగా మంత్రి ప్రకటించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ తో పాటు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై వివరాలు వెల్లడించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు డిస్కంల పరిధిలో 1,02,538 కొత్త ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అయితే మరో 46 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపిన మంత్రి గొట్టిపాటి.. వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లను కూడా మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు 2025--26 ఆర్థిక సంవత్సరంలో మూడు డిస్కంల పరిధిలో రూ.839.44 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలో ఇప్పటివరకు 2,61,481 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్రాజెక్టుల అమలుతో విద్యుత్ కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1059 కోట్లు ఆదా అవుతుందని పేర్కొన్నారు.

11 కేవీ లైన్ల దగ్గర సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా వినియోగదారులకు 25 సంవత్సరాల పాటు ఒకే విధమైన టారిఫ్‌తో విద్యుత్ అందించవచ్చని మంత్రి తెలిపారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్రాజెక్టుల కోసం భూ సేకరణ జరుగుతోందని, 1035 మెగావాట్ల సామర్థ్యానికి టెండర్లు పిలిచినట్లు వెల్లడించారు. రాబోయే మే నెల నుంచి సోలార్ ప్లాంట్ల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని మంత్రి స్పష్టం చేశారు. 2028--30 నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్లాంట్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైతులకు ఉదయం వేళల్లోనే 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించగలమని మంత్రి చెప్పారు. గృహ, పారిశ్రామిక, వ్యాపార వర్గాలతో పాటు రైతులకు కూడా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడమే రాష్ట్ర విద్యుత్ శాఖ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

# సామాజిక సేవా స్ఫూర్తిని చాటుకుంటున్న గల్ఫ్ తెలుగుదేశం తమ్ముళ్లు



గల్ఫ్ దేశాలలోని దాదాపు ప్రతి ప్రవాసాంధ్రుడు ఒక ఉద్యోగే. కొందరు వ్యాపారస్తులు మినహా, మిగతా వారు తమ ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటూ వీలు చేసుకొని అదే పని గంటల మధ్యలో తోటి తెలుగువారికి సహాయం చేయడం ప్రశంసనీయమైన విషయం. ఎడారి నాట ఇబ్బందులను ఎదుర్కొనే తెలుగువారికి తోడుగా ఉండే విషయంలో ఒమాన్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇతరుల కంటే ముందంజలో ఉండే ప్రయత్నం చేస్తారు. తద్వారా సల్తనత్‌లో నిజమైన సామాజిక సేవా స్ఫూర్తిని వెల్లువెత్తిస్తున్నారు.


సందర్శక వీసాపై వచ్చి మరణించిన ఒక పేద మహిళ మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు ఒమాన్‌లోని భారతీయ ఎంబసీతో సహా అందరూ నిధుల లేమి కారణంగా చేతులెత్తేసిన నేపథ్యంలో తామున్నామంటూ తెలుగు తమ్ముళ్లు ముందుకు వచ్చారు. తూర్పు గోదావరి జిల్లా చిత్తవరం గ్రామానికి చెందిన మురళ రాజమణి అనే మహిళ సందర్శక వీసాపై ఒమాన్‌కు వచ్చి అనారోగ్యంతో గత సంవత్సరం డిసెంబర్ 4న మరణించింది. మృతదేహాన్ని స్వదేశానికి పంపించాల్సిందిగా ఆమె కుటుంబసభ్యులు అటు విజయవాడలోని ఏపీ ఎన్నార్టీ సంస్థతో పాటు ఇటు భారతీయ ఎంబసీకి విజ్ఞాపనలు పంపించారు. ఈ విషయంలో సహాయం చేయవల్సిందిగా ఏపీ ఎన్నార్టీ అధికారులు మస్కట్‌లోని భారతీయ ఎంబసీని కోరారు.

మృతదేహాలను పంపించడానికి తమ వద్ద నిధులు లేవని మస్కట్‌లోని భారతీయ ఎంబసీ నిస్సహాయత వ్యక్తం చేయడంతో రాజమణి మృతదేహం రెండు నెలలకు పైగా మస్కట్‌లో పడిఉంది. ఈ నేపథ్యంలో మానవీయ కోణంలో మస్కట్‌లోని తెలుగుదేశం పార్టీ ఎన్నారై అభిమానులు స్పందించారు. ఇందుకు అవసరమైన డబ్బును వారు తలో కొంచెం చెల్లించి రాజమణి మృతదేహాన్ని ఇటీవల స్వదేశానికి పంపించారు.

దళారుల మాటలను నమ్మి సందర్శక వీసాలపై ఒమాన్‌కు ఉద్యోగాన్వేషణ కోసం వచ్చి మోసపోకూడదని టీడీపీ నాయకులు గరిపాటి సత్య శ్రీధర్, యం.రాజేశ్‌లు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాలపై విద్యార్థుల వినూత్న కార్యక్రమం

దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. అతివేగంగా వాహనాలు నడుపుతూ ఎదుటి వాళ్ల ప్రాణాలు కొందరు తీస్తుంటే.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా మరికొందరు ప్రమాదాల్ని కొనితెచ్చుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి, పౌరుల్లో ట్రాఫిక్ నిబంధనలను పకడ్బందీగా అమలు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికి పరివర్తన రావడం లేదు. అందుకే అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విద్యార్థులు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ఈ 2026వ సంవత్సరంలో యువత జాగ్రత్తలు తీసుకోవాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రభుత్వం సూచిస్తున్న సూచనలు పాటించాలని విద్యార్థులు ఒక సంఖ్య మాదిరిగా మానవహారం నిర్వహించారు. ఓ స్కూలుకు సంబంధించిన వేలాదిమంది విద్యార్థులు ఆకట్టుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. మన ప్రాణాలతో పాటు ఎదుటి వారి శ్రేయస్సు కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సందేశమిస్తూ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరం సర్వరాయ ఉన్నత పాఠశాలలో వందలాదిగా విద్యార్థులు వెరైటీ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఇది 2026 సంవత్సరం కాబట్టి ఈ ఏడాదిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించాలని కోరుతూ 2026 నంబర్ వచ్చేలా విద్యార్థులు ఒక వరుస క్రమంలో నిలబడి మంచి మెసేజ్ ఇచ్చారు.



# ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మెగా వైద్య శిబిరం



ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా విజయనగరం జిల్లాలోని తెర్లం మండలం లోచర్ల గ్రామంలో ఫిబ్రవరి 20 (శుక్రవారం)న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఈ ఆరోగ్య శిబిరం కొనసాగనుంది. గ్రామ సర్పంచ్ గర్భపు దాలమ్మ ఆధ్వర్యంలో, సర్పంచ్ ప్రతినిధి గర్భపు మునుస్వామి సహకారంతో రాగోలు జేమ్స్ హాస్పిటల్ వైద్య బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ మెగా క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. పూర్తిగా ఉచితంగా పలు పరీక్షలు నిర్వహించనున్నారు. బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ, 2డి ఎకో, ఛెస్ట్ ఎక్స్‌రే వంటి గుండె మరియు ఊపిరితిత్తులకు సంబంధించిన పరీక్షలు చేయనున్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మమోగ్రఫీ, పాప్ స్మియర్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించబడతాయి. క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం ఈ శిబిరం ప్రత్యేకత. అంతేకాకుండా గుండె, కిడ్నీ, ఊపిరితిత్తులు, మెదడు, వెన్నుముక, ఎముకలు, కంటి సంబంధిత సమస్యలు, స్త్రీల వ్యాధులు వంటి అనేక రకాల అనారోగ్యాలపై నిపుణులైన వైద్యులు తనిఖీలు నిర్వహించనున్నారు. అవసరమైన వారికి అక్కడికక్కడే ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తారు. చిన్న సమస్యే అని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గుర్తించేలా వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నారు. పరీక్షల అనంతరం శస్త్రచికిత్సలు లేదా ప్రత్యేక వైద్య సేవలు అవసరమైన రోగులను గుర్తించి, వారికి తదుపరి చికిత్స కోసం ఆసుపత్రికి రిఫర్ చేయనున్నారు. ముఖ్యంగా అర్హులైన వారికి NTR Vaidya Seva పథకం ద్వారా పూర్తిగా ఉచిత చికిత్స అందించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. దీని వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు పెద్ద ఉపశమనం లభించనుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలను ఆలస్యం చేయడం వల్ల చిన్న వ్యాధులు పెద్దవిగా మారుతున్న నేపథ్యంలో, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని వైద్య నిపుణులు పేర్కొన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని వారు సూచిస్తున్నారు. ఈ శిబిరం ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషించనుంది. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గర్భపు దాలమ్మ, ప్రతినిధి గర్భపు మునుస్వామి విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి హాజరై పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. లోచర్ల గ్రామానికి ఇది ఒక అరుదైన అవకాశం అని, ప్రతి ఒక్కరూ తప్పకుండా పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# రాష్ట్ర పండుగగా పైడితల్లి అమ్మవారి జాతర... ప్రకటించిన ప్రభుత్వం

**● ఉత్సవాల కోసం రూ.50 లక్షల నిధుల మంజూరు... దేవాదాయశాఖ కమిషనర్‌కు ఆదేశం**



రాజాం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరను రాష్ట్ర ఉత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జీవో విడుదల చేసిందని ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ అన్నారు. రాజాం పట్టణంలో పోలిపల్లి పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో కాపీను అమ్మవారి వద్ద ఉంచి పూజలు నిర్వహించారు. 3 రోజుల పాటు జరిగే ఈ జాతరను రాష్ట్ర పండుగ ప్రకటించడంతో యాత్ర 3 రోజుల పాటు అధికారిక ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ మేరకు రూ.50 లక్షలు నిధులు కూడా మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 1926లో అమ్మవారి ఆలయ నిర్మాణం జరిగిందని 100 ఏళ్ల పండగ కావడంతో ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే మురళీమోహన్‌కు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ నెల 22న ప్రారంభమయ్యే యాత్ర మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే పట్టణంలో విద్యుత్ దీపాల అలంకరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మూడు రోజులపాటు పౌరాణిక నాటకాలు, పలు సంస్కృతి కార్యక్రమాలు, సినీ బుల్లితెర నటులతో కార్యక్రమాలను కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని నిత్యం పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

**అసలు ఎవరీ పైడితల్లి:**

ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి పైడితల్లి అమ్మవారు గజపతుల వంశానికి చెందిన ఆడపడుచు. చారిత్రక ఆధారాల ప్రకారం 18వ శతాబ్దంలో విజయనగరం రాజు బొబ్బిలి రాజుతో యుద్ధం సాగింది. ఆ సమయంలో రాజు సోదరి పైడిమాంబ (పైడితల్లి) మశూచి వ్యాధితో బాధపడుతుండగా, యుద్ధంలో తన అన్న విజయ రామరాజు మరణించిన వార్త విని ఆమె దుఃఖంతో ప్రాణాలు విడిచారు. తర్వాత ఆమె ఒక సైనికుడు పతివాడ అప్పలనాయుడికి స్వప్నంలో దర్శనమిచ్చి, తన విగ్రహాన్ని ఆ ప్రాంతంలోని సరస్సు దగ్గర కనుగొని ప్రతిష్ఠించాలని ఆదేశించింది. అలా నిర్మించిన ఆలయంలో పైడితల్లి అమ్మవారి పూజలు, ఉత్సవాలు నేటికీ నిరాటంకంగా కొనసాగుతున్నాయి. ఇందులో సిరిమానోత్సవం అత్యంత విశిష్టమైనదిగా, ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకగా భావిస్తారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు విజయనగరానికి చేరి పైడిమాంబ దర్శనం తీసుకుంటారు. సిరిమానోత్సవం ఉత్తరాంధ్ర సంస్కృతికి ప్రతీక.

# గ్రామ స్వరాజ్యం కూటమితోనే సాధ్యం

**●రాష్ట్రంలో ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలతో మంచి ఫలితాలు**

**●పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత కార్యక్రమాలకు మరింత బలాన్ని చేకూర్చే దిశగా ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ**

**●ఏలూరు తొలివిడతగా ఆటోలు పంపిణీ చేసిన స్వచ్ఛంధ్ర ఛైర్మన్ పట్టాభిరామ్**



ఏలూరు (చైతన్యరథం): జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు కార్యాలయం ప్రాంగణంలో గురువారం ఏపీ స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ద్వారా ఏలూరు జిల్లా తొలివిడతగా నియోజకవర్గానికి ఒక్కొక్క ఆటో చొప్పున 7 గ్రామ పంచాయతీలకు కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీలు ఎలక్ట్రికల్ ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ... రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దుటకు, పరిశుభ్రంగా మార్చటం కోసం రాష్ట్రంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో ఒక ఉద్యమంగా ముందుకుతీసుకు వెళుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా 12 వేలు ట్రై సైకిల్స్, 5 వేలు పుష్ కాట్స్ అందించామని అన్నారు. పైలెట్ మేనేజ్మెంటు ప్రాసెస్ ద్వారా 200 ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ చేశామని, ఈ రోజున ఏలూరు జిల్లా ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందించామని అన్నారు. రెండు పేజ్‌లో రాష్ట్రంలో 3 వేలు ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీకి రంగంసిద్ధం చేస్తున్నామని అన్నారు. జిల్లాలో 8 చోట్ల ప్లాస్టిక్ మేనేజ్మెంటు యూనిట్లు స్థాపనకు శ్రీకారం చుట్టనున్నామని ఒక్కొక్క ప్లాంటుకు రూ 17 నుండి రూ 18 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం వల్ల కాలుష్యం తగ్గడమే కాకుండా నిర్వహణ ఖర్చులు బాగా తగ్గుతాయని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రకార్పొరేషన్ ద్వారా అందజేస్తున్న ఈ ఎలక్ట్రికల్ ఆటోలు పరిశుభ్రత కార్యకలాపాలు మరింత సమర్ధవంతంగా సాగేందుకు దోహదపడతాయని తెలిపారు. ఇంటి నుంచి తడి, పొడి చెత్తను నూటికినూరుశాతం సేకరించాలని అన్నారు. ప్రతినెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరిలో ఆలోచనలు కలిగి మంచి ఫలితాలను ఇస్తుందని అన్నారు. గ్రామస్థాయిలో ప్రతిరోజు చెత్తసేకరణ అనంతరం చెత్తను డంపింగు యార్డులకు తరలించేందుకు ఈ ఎలక్ట్రికల్ ఆటోలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టరు కె.ఉదయ భాస్కర్, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, ఆర్డబ్ల్యూఎస్ యస్ ఇ జి.త్రినాధబాబు, వివిధ గ్రామాలు పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కట్టుకునేవారికి గుడ్ న్యూస్... రూపాయికే ఇంటి ప్లాన్

అమరావతి (చైతన్యరథం): పట్టణాల్లో నివసిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక గొప్ప శుభవార్త అందించింది. జీవో నం. 20 ప్రకారం, 50 చదరపు మీటర్ల లోపు ఇల్లు నిర్మించుకునేవారు కేవలం రూ.1 రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లోనే తమ ఇంటి ప్లాన్ అనుమతులను పొందవచ్చు. ఈ నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా గొప్ప ఊరట లభించింది.

**పాత నిబంధనలు:** గతంలో, ఇంటి ప్లాన్ అనుమతులు పొందాలంటే ఫీజుల రూపంలో వేలకు వేలు చెల్లించాల్సి వచ్చేది. అంతేకాకుండా, అధికారులకు అదనంగా చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి ఉండేది. 50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో భవనం నిర్మించుకోవాలంటే అప్లికేషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఛార్జీలు, స్థల అనుమతులు, భవన అనుమతులు, చెట్ల సంరక్షణ, ఇంకుడు గుంతలు, లేబర్ సెస్ మొదలైన అనేక ఛార్జీలు ఉండేవి. ఈ ఛార్జీలన్నీ కలిపి ఇంటి ప్లాన్ అనుమతి పొందడం ఒక పెద్ద భారంగా ఉండేది.



## నియోజకవర్గ సాగునీటి లిఫ్ట్‌ల నిర్వహణపై తక్షణమే దృష్టి సారించాలి

**● ప్రశ్నోత్తరాల సమయంలో చిలకలూరిపేట ప్రజలు ఎదుర్కొంటున్న సాగు, తాగునీటి సమస్యను మంత్రి నిమ్మల రామానాయుడికి తెలియచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లాలోని ప్రధాన నియోజకవర్గమైన చిలకలూరిపేట ప్రజలకు సాగు, తాగునీరు అందించే పలు లిఫ్ట్‌ల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారిందని, గతంలో కూడా సమస్యను ప్రభుత్వానికి తెలియచేయడం జరిగిందని, సమస్య తీవ్రత దృష్ట్యా మరోసారి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి తెలియచేస్తున్నానని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గురువారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రత్తిపాటి నియోజకవర్గంలోని ఎత్తిపోతల వ్యవస్థ (లిఫ్ట్ లు) నిర్వహణా సమస్యపై మాట్లాడారు. సాగు, తాగునీటి లిఫ్ట్‌ల నిర్వహణా బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తామని గతంలో జలవనరుల శాఖా మంత్రి చెప్పారని, కానీ ఇంతవరకు అది కార్యరూపం దాల్చలేదని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేట్ ఏజెన్సీలు సాధారణంగా ప్రజల ఇబ్బందుల కంటే వ్యాపార ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తాయి కాబట్టి, ప్రభుత్వం వాటికి సకాలంలో డబ్బులు చెల్లించనంతకాలం బాగానే పనిచేస్తాయని, ఏదైనా సమస్యవల్ల నిధుల చెల్లింపు ఆగిపోతే, లిఫ్టుల నిర్వహణ స్తంభించి, ప్రజలకు నీటి కష్టాలు మొదలవుతాయన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చే లిఫ్ట్‌ల నిర్వహణకు గాను, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వాటి నిర్వహణను నిఘా ఉంచితే బాగుంటుందని ప్రత్తిపాటి సూచించారు. నియోజకవర్గంలోని నీటి అవసరాలకు మూడు ప్రధాన వాగులే దిక్కని, నక్కవాగు, కుప్పగంజి, ఓగేరు వాగులపైనే 50 శాతం లిఫ్టుల వరకు ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. కానీ ఆ వాగులన్నీ పూడిక, కంపచెట్లతో నిండిపోవడంతో నీటి ప్రవాహానికి ఇబ్బందిగా ఉందని, కాబట్టి ప్రభుత్వం ఏటా వాగులను బాగుచేయడంపై కూడా ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. వాగుల్లో నీటి ప్రవాహం సాఫీగా ఉన్నప్పుడే లిఫ్టులు నిరాటంకంగా పనిచేస్తాయని, అప్పుడే ప్రజలకు సాగు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు.

**త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం.. : మంత్రి నిమ్మల**

చిలకలూరిపేట నియోజకవర్గంలోని లిఫ్టుల ఆధునికీకరణ, నిర్వహణ అంశాన్ని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గతంలోనే తనకు తెలియచేశారని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం నిర్వహించడం కష్టసాధ్యం కాబట్టి, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే ఆలోచన చేశామని జలవనరుల శాఖమంత్రి నిమ్మల తెలిపారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తామని, నియోజకవర్గంలోని మూడు వాగులను బాగు చేయించడంపై దృష్టి పెడతామని మంత్రి నిమ్మల స్పష్టంచేశారు.

# గిరిజనుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**●రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ గారు ఇటీవల శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ పై మీడియా వేదికగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గిరిజన సంక్షేమం కోసం ?9,190 కోట్లను కేటాయించడం గిరిజన సమాజ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న స్పష్టమైన చిత్తశుద్ధికి మరియు కట్టుబాటుకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ భారీ కేటాయింపు గిరిజనుల జీవితాల్లో ఆర్థిక, విద్యా, సామాజిక రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడానికి దోహదపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు సువర్ణ పాలన రాష్ట్ర గిరిజన ముఖచిత్రాన్ని మార్చివేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజనుల సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధి పట్ల వారు చూపుతున్న దృఢ సంకల్పం అభినందనీయమని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా సదుపాయాల విస్తరణ, గిరిజన విద్యార్థులకు హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు, రహదారులు, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం గిరిజనుల భవిష్యత్తును బలోపేతం చేసే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గిరిజనుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం మరియు అన్యాయం జరిగిందని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో గిరిజనుల అభ్యున్నతికి దోహదపడే అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేయడం, గిరిజన ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం, గిరిజనుల హక్కులను పరిరక్షించడంలో విఫలం కావడం వంటి చర్యలు గిరిజన సమాజానికి తీవ్ర నష్టం కలిగించాయని ఆయన విమర్శించారు. గిరిజనుల సంక్షేమాన్ని పక్కనపెట్టి, వారి అభివృద్ధిని అడ్డుకునే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం అమలు చేసిన పలు కీలక పథకాలను నిలిపివేయడం వలన గిరిజన విద్యార్థులు, యువత, రైతులు మరియు గిరిజన కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారని, దీంతో గిరిజన అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఇది గిరిజన సమాజంపై జరిగిన అన్యాయం అని ఆయన స్పష్టం చేశారు. గిరిజనుల హక్కులను కాపాడటం ప్రతి ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, ఆ బాధ్యతను గత ప్రభుత్వం విస్మరించిందని ఆయన అన్నారు. గిరిజనుల సంక్షేమం మరియు అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలను ఆయన హర్షిస్తూ యువనేత లోకేష్ బాబు నాయకత్వంలో గిరిజన సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచి కూటమి ప్రభుత్వ బడ్జెట్

**● అసెంబ్లీలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): అసెంబ్లీలో జరిగిన 2026-27 బడ్జెట్ చర్చలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కీలక ప్రసంగం చేశారు. ఈ బడ్జెట్ కేవలం ఆదాయ ఖర్చుల లెక్కల పత్రం మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును బలోపేతం చేసే ప్రభుత్వ సంకల్పానికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక అభివృద్ధి అంటే ప్రజలకు లభించే అవకాశాల విస్తరణేనన్న నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ మాటలను ఈ సందర్భంగా ఆయన ఉటంకించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం 3,32,205 కోట్ల రూపాయల వ్యయంతో బడ్జెట్‌ను ప్రతిపాదించిందని, అందులో పెట్టుబడి వ్యయం కోసం రూ.53,915 కోట్లు కేటాయించడం గొప్ప విషయమని కొనియాడారు. గత బడ్జెట్ తో పోలిస్తే పెట్టుబడి వ్యయం 33% పెరిగిందని, ఇది భవిష్యత్తులో రాష్ట్రానికి సంపదను సృష్టించే పెట్టుబడి అని ఆయన స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యతలను విస్మరించి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం మౌలిక సదుపాయాలైన రహదారులు, ఎనర్జీ, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు 6,000 కోట్లకు పైగా నిధులు కేటాయించడాన్ని స్వాగతిస్తూ, ఇది వ్యవసాయం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ఎంతగానో ఊతమిస్తుందని వెంకట్రావు పేర్కొన్నారు. అలాగే అమరావతిని కేవలం పరిపాలన కేంద్రంగానే కాకుండా, ప్రపంచ స్థాయి ఆర్థిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. సంపద సృష్టి కోసం 100 కోట్ల సీడ్ కార్పస్‌తో 'ఏపీ వెల్త్ ఫండ్' ఏర్పాటు చేయడం ఒక విప్లవాత్మక నిర్ణయమని ఆయన అభివర్ణించారు. విద్యుత్ రంగానికి 13,934 కోట్లు మరియు విద్యా రంగానికి దాదాపు 35,000 కోట్లు, బడ్జెట్‌లో 10% కేటాయించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేస్తూ చట్టం తీసుకురావాలని ఆయన ప్రభుత్వానికి ఒక కీలక సూచన చేశారు. తన నియోజకవర్గానికి గతంలో ప్రాతినిధ్యం వహించిన ప్రముఖ నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య మాటలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

# మసీదుల వద్ద ప్రత్యేక శానిటేషన్, తాగునీటి సదుపాయాలు కల్పించాలి

**◆ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గళ్లా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసం నెల వంక కనిపించడంతో ఆరంభమైన సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులు అందరికీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసం శాంతి, సహనం, పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీక అని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందించుకునే ఈ పవిత్ర కాలంలో సమాజంలో ఐక్యత మరింత బలపడాలని, తరావీహ్ నమాజ్, ఉపవాస దీక్షలు భక్తిశ్రద్ధలతో నెలంతా సాగాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా మసీదుల పరిసరాల్లో శానిటేషన్ పనులు సమర్థంగా నిర్వహించి పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. ప్రార్థనలకు వచ్చే భక్తులకు తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అదేవిధంగా సెహరి సమయంలో మసీదులకు వెళ్లే ముస్లిం సోదరులకు వీధి కుక్కల బెడద లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మరియు సంబంధిత శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రతి మసీదు వద్ద అదనంగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసి చెత్త పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

# బీసీల అభ్యున్నతి కూటమితోనే సాధ్యం




గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి రూ.51,021 కోట్లను కేటాయించడం హర్షణీయమని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. బీసీ వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయానికి పెద్ద ముందడుగు అని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లను కేటాయించగా, ఈ ఏడాది అదనంగా రూ.3,665 కోట్లను పెంచి మొత్తం రూ.51,021 కోట్లను కేటాయించడం ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ వర్గాలపై చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇందులో బడ్జెట్ ద్వారా బీసీ సంక్షేమానికి రూ.10,669 కోట్లు, ఆదరణ 3.0 పథకానికి రూ.1,000 కోట్లు, ఉచిత విద్యుత్ కోసము రూ.150 కోట్లు, నేల్లాకు రూ.50 కోట్లు వంటి పలు అంశాలకు నిధులు కేటాయించడం ద్వారా బీసీ కుటుంబాలకు ప్రత్యక్ష లాభం చేకూరుతుందని తెలిపారు. బీసీల అభ్యున్నతిపై కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను బడ్జెట్ కేటాయింపుల రూపంలో నెరవేర్చుతోందని స్పష్టం చేశారు.

# స్టేట్ టు బూత్, లీడర్ టు క్యాడర్ అనుసంధానం కోసమే మై టీడీపీ యాప్

**◆మై టీడీపీ యాప్ పోస్టర్లు ఆవిష్కరించిన గద్దె క్రాంతి కుమార్**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర స్థాయి నుండి బూత్ స్థాయి వరకు, లీడర్ టు క్యాడర్ వరకు ప్రతి సమాచారాన్ని అందించేందుకు నారా లోకేష్ ఆలోచనలతో రూపొందించినది మై టీడీపీ యాప్ అని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. గురువారం ఉదయం అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి గద్దె క్రాంతి కుమార్ మై టీడీపీ యాప్ పోస్టర్లు, బ్యానర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు ఉపయోగపడే విధంగా "మై టీడీపీ" యాప్ రూపొందించబడిందన్నారు. కూటమి ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారుల వివరాలు, పార్టీ అప్డేట్లు, రాష్ట్ర స్థాయి నుండి బూత్ స్థాయి వరకు సమగ్ర సమాచారం ఈ యాప్ ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు. మీడియా కార్యక్రమాలు, గ్రౌండ్ లెవల్ కార్యకలాపాలు, పార్టీ శ్రేణులు నిర్వహించే సేవా కార్యక్రమాలు వంటి వివరాలు కూడా యాప్‌లో నమోదు చేయవచ్చన్నారు. అదేవిధంగా, యాప్ ద్వారా కార్యకర్తలు చేస్తున్న పనులను మంత్రి నారా లోకేష్ స్వయంగా పరిశీలిస్తూ, మెరుగైన పనితీరు కనబరిచిన వారికి నేరుగా ప్రశంసలు అందజేస్తున్నారని పేర్కొన్నారు.

# సీఎం వినుకొండ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్



వినుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 21వ తేదీన వినుకొండ పట్టణంలో పర్యటించనున్నారు. "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఆయన విచ్చేసి, పట్టణంలో పారిశుద్ధ్య పనులు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గురువారం పర్యటన ఏర్పాట్లను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీఎం బహిరంగ సభ నిర్వహించనున్న సభ గ్రౌండ్‌ను జీవీ ఆంజనేయులు సందర్శించారు. వేదిక నిర్మాణం మరియు ప్రజల కోసం చేయాల్సిన సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు. సీఎం హెలికాప్టర్ దిగేందుకు సిద్ధం చేస్తున్న జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌ను పరిశీలించి భద్రతా పరమైన చర్యలపై ఆరా తీశారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు జీవీ ఆంజనేయులు సూచించారు.

# బలహీన వర్గాలకు రాష్ట్ర బడ్జెట్‌లో మెండుగా కేటాయింపులు

**◆దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ రూపకల్పన : కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా, భవిష్యత్‌కు భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. 2026-2027 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మీడియా సమావేశంలో గురుమూర్తి మాట్లాడారు. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా వేసిన బలమైన అడుగు ఈ బడ్జెట్ అన్నారు. బడుగుబలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సాగునీరు, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ రంగాలను బలోపేతం చేసే విధంగా నిధులు కేటాయించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన బడ్జెట్ ఇది అని అన్నారు. అదేవిదంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.18,224 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో గృహనిర్మాణానికి రూ.6,357 కోట్లు కేటాయించారని తెలిపారు. సంక్షేమానికి మొత్తం రూ.91,527 కోట్లు కేటాయించగా, బీసీల అభివృద్ధికి రూ.51,021 కోట్లు, ఎస్టీలకు రూ.9,190 కోట్లు, మైనార్టీలకు రూ.6,090 కోట్లు, మహిళా-శిశు-వికలాంగుల సంక్షేమానికి రూ.4,582 కోట్లు కేటాయించారని వివరించారు.

విజన్ 2047 లక్ష్యంగా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, వ్యవసాయం-విద్య-వైద్యం రంగాలను బలోపేతం చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులను ఆకర్షించే విధంగా బడ్జెట్ రూపొందించిందన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే ప్రగతి సాధక ప్రజా బడ్జెట్ అని వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం ప్రతి ఒక్కరికి ఆదర్శమని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. జగ్గయ్యపేట పట్టణంలోని హిందూ చైతన్య వేదిక జగ్గయ్యపేట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్న శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూకల కుమార్ రాజా, వెంగళరావు, సంకా వెంకట్రావు, సంకా భాస్కరరావు, అలీ రవిచంద్, షేక్ ఇజాజ్, పున్నా ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో అండగా సీఎంఆర్ఎఫ్ : ధూళిపాళ్ల నరేంద్ర



పొన్నూరు (చైతన్యరథం): అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆపత్కాలంలో అండగా నిలుస్తుందని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వ్యాఖ్యానించారు. గురువారం నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఇటీవల సీఎంఆర్ఎఫ్ ద్వారా విడుదలైన రూ.6.03 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల భరతం పడతాం

## హోం మంత్రి అనిత హెచ్చరిక, ఎమ్మెల్యే ప్రశాంతి అవేదనపై స్పందన



కోవూరు(చైతన్యరథం): నేటి టెక్ యుగంలో సైబర్ క్రైం అనేది ఒక వ్యక్తి సమస్యలా కాకుండా సమాజ భద్రతకు పెను సవాల్‌గా మారిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ క్రైం అంశంపై గురువారం ఆమె అసెంబ్లీలో మాట్లాడారు. డిజిటల్ లావాదేవీలు పెరిగిన కొద్దీ, డిజిటల్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజల అమాయకత్వాన్నే ఆయుధంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పార్ట్‌టైమ్ జాబ్స్, ట్రేడింగ్, మ్యాట్రిమోని పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటీపీ, కేవైసీ పేరుతో మోసాలు, సోషల్ మీడియా అకౌంట్ల హ్యాకింగ్, ఫేక్ జాబ్, లాటరీ, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లు, “డిజిటల్ అరెస్ట్” పేరుతో బెదిరింపులు బాధిత కుటుంబాలకు జీవితాంతం మరిచిపోలేని గాయాలుగా మారుతున్నాయన్నారు. కష్టపడి సంపాదించిన డబ్బు నిమిషాల్లో మాయమవుతోందని చెప్పారు. ఉదాహరణకు కోవూరుకు చెందిన ఒక మహిళకు కేవైసీ పేరుతో వచ్చిన లింక్ క్లిక్ చేసి 2 లక్షలు పోగొట్టుకున్న విషయాన్ని ఆమె సభలో ప్రస్తావించారు. సైబర్ క్రైం కంట్రోల్‌కు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. 24/7 కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ సెల్‌లను బలోపేతం చేయాలని, ఫిర్యాదు చేసిన వెంటనే ఫాస్ట్ ట్రాక్ యాక్షన్ సిస్టమ్ ఉండాలన్నారు. బ్యాంకులు, టెలికాం కంపెనీలతో స్ట్రాంగ్ కోఆర్డినేషన్, సైబర్ నేరాలపై కఠిన శిక్షలు ఉండాలన్నారు. అలాగే ప్రజలు కూడా ఎవరికీ ఓటీపీ పిన్, బ్యాంక్ వివరాలు చెప్పకూడదని, అనుమానాస్పద లింకులపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దన్నారు. మోసం జరిగితే ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, డిజిటల్ ఇండియా బలంగా ఉండాలంటే, సైబర్ భద్రత ఇంకా బలంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్‌పై పోరాటం అంటే కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రభుత్వ విధానం, వ్యవస్థ, ప్రజల అవగాహన మూడు కలిసి నడవాల్సిన అవసరాన్ని ఆమె వెల్లడించారు. దీనిపై హెూం మంత్రి తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే ప్రశాంతి ప్రశ్నలకు హోం మంత్రి అనిత సమాధానం ఇచ్చారు. సైబర్ నేరగాళ్ల భరతం పడతామని హెచ్చరించారు.

సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాల స్థాయిలో అవగాహన పెంచేలా కృషి చేస్తున్నామన్నారు.



## కేంద్ర హోంశాఖ మంత్రితో మాట్లాడాను

# ఆర్డీటీ సమస్యకు త్వరలోనే పరిష్కారం

### అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ
### సీఎంను కలిసిన ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెస్ రాజు, సురేంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): అనంతపురం జిల్లా ప్రజలకు అనేక సేవలందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) సంస్థ సమస్య అతి త్వరలోనే పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, కాల్వ శ్రీనివాసులుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్‌కు సంబంధించిన విషయం కేంద్రం వద్ద పెండింగ్ ఉందని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని అసెంబ్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఆర్డీటీ సమస్య పరిష్కారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామన్నారు. అనంతపురం జిల్లా ప్రజలకు ఆర్డీటీ చాలా ముఖ్యమైనదన్నారు. ఆర్డీటీని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఆర్డీటీ సంస్థ విషయాన్ని కేంద్రంతో ఇప్పటికే పలుమార్లు చర్చించామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా ఈ సమస్య పట్ల సానుకూలంగానే ఉన్నారని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# చదువు, సాంకేతికత, పట్టుదల కలిస్తే వ్యవసాయంలో లాభాల పంటే!

## యువరైతు విజయగాథ

పొదలకూరు (చైతన్యరథం): చదువు, సాంకేతికత, పట్టుదల కలిస్తే వ్యవసాయంలో లాభాలు సాధ్యమని యువ రైతు నిరూపించారు.. మెట్టప్రాంతంలోని మారుమూల గ్రామంలో షేర్నెట్ కింద పూల సాగు చేస్తూ లాభాలు సాధిస్తూ గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.. స్థానిక అధికారుల సూచనతో కలెక్టర్ గుర్తించి ఛాంపియన్ రైతుగా ప్రకటించారు. న్యూస్టుడే, పొదలకూరు: పొదలకూరు మండలం ఇనుకుర్తి పంచాయతీ ముదిగేడుకు చెందిన చిరంజీవి అనే యువకుడు 2013లో ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేశారు. పలు నగరాల్లో ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేసి జన్మభూమిపై మక్కువతో స్వగ్రామానికి వచ్చేశారు. వ్యవసాయంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉద్యాన సాగుపై దృష్టిపెట్టారు. మార్కెట్లో ఏడాది పొడవునా డిమాండు ఉండే పూల సాగు చేయాలని నిర్ణయించారు. తనకున్న ఎకరా పొలంలో రూ.25 లక్షలతో షేడ్ నెట్ నిర్మించారు. భూమి సాగు, ఎరువులు, సాగునీరు తదితర వసతులతో సిద్ధం చేసి పునె నుంచి (తిరుంగళ్) అనే రకం మొక్క ఒకటి రూ.3.50 వంతున 60,000 చామంతి మొక్కలను కొనుగోలు చేశారు. సాగు ఖర్చులు కలిపి రూ.9 లక్షలు వెచ్చించి గతేడాది నవంబరులో సాగు చేపట్టారు. జనవరి నుంచి పూలు కోతకు వస్తున్నాయి. మార్కెట్లో కిలో రూ.100 నుంచి రూ.200 వరకు విక్రయిస్తున్నారు. వివాహాలు, తిరునాళ్లు, వివిధ పండగల సమయాల్లో ఆలయాల్లో పూజలకు వీటి డిమాండ్ ఎక్కువగా ఉంది. ప్రస్తుతం రోజుకు 50 కేజీల పూలు వస్తుండగా నెల్లూరు, పొదలకూరు తదితర ప్రాంతాల్లో విక్రయిస్తూ రోజుకు రూ.5000కు పైగా సంపాదిస్తున్నారు.



### ప్రభుత్వ సాయం

ఉద్యానశాఖలో వివిధ పంటల సాగుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తోందని యువ రైతు చిరంజీవి వెల్లడించారు. షెడ్, నెట్‌కు రూ.25 లక్షలు కాగా అందులో 50 శాతం, పూల మొక్కల పెంపకానికి రూ.9 లక్షలకు 50 శాతం వరకు రాయితీ ఇచ్చారన్నారు. పూల సాగు లాభదాయకంగా ఉందని, మూడునెలల వరకు దిగుబడులు వస్తాయన్నారు. సీజన్ ముగియగానే ప్రత్యామ్నాయంగా మరో సాగుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు ఆదేశాలతో చాంపియన్ రైతుగా తనకు గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# వెలుగొండకు సీఎం చంద్రబాబు

## ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, టీడీపీ నేతల బృందం

యర్రగొండపాలెం(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకాశం జిల్లా పర్యటుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజబాబు, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్సన్ బాబు బృందం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్, టన్నెల్ పనుల పరిశీలన నేపథ్యంలో, అధికార యంత్రాంగం ఏర్పాట్లను సమీక్షించింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజబాబు, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సబ్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, డీఎస్పీ నాగరాజు, ఆర్డీఓ యర్రగొండపాలెం సీఐ అజయ్ బాబు, వెలుగొండ ప్రాజెక్ట్ ఎస్ఈతో కలిసి సమగ్రంగా ఏర్పాట్లను గూడూరి ఎరిక్సన్ బాబు పరిశీలించారు.





# ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు: ఘనంగా శోభాయాత్ర

నెల్లూరు(చైతన్యరథం): మరాఠీ మిత్రమండలి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. చిన్న బజార్ నుంచి ప్రారంభమైన శోభాయాత్ర కాపు వీధి, ట్రంక్ రోడ్ గుండా శివాజీ విగ్రహం వరకు భారీ ర్యాలీగా సాగింది. దేశభక్తి నినాదాలతో ప్రాంతం మారుమోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథిగా టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, 47వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, మరాఠీ మిత్రమండలి అధ్యక్షుడు దేవా, జనరల్ సెక్రటరీ కల్వకుంట భాస్కర్ , శ్రీమంతుల శేఖర్ పాల్గొన్నారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దీపప్రజ్వలన, శివాజీ జీవిత చరిత్రపై ప్రసంగాలు, యువతకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. దర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ ధైర్యం, దేశభక్తి, స్వాభిమానానికి ప్రతీక అయిన శివాజీ ఆశయాలను యువత ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మరాఠీ మిత్రమండలి సభ్యులు, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి.

# రాప్తాడులోని లక్ష ఎకరాల ఆయకట్టును స్థిరీకరించండి

## ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి, సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు



రాప్తాడు, (చైతన్యరథం): హంద్రీనీవా ప్రాజెక్ట్ ఫేజ్- 2 కింద రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలో 1,03,362 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రిని ఆయన ఛాంబర్‌లో కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో గతంలో చేపట్టిన హంద్రీనీవా ప్రధాన కాలువ వివిధ ప్యాకేజీల నందు ప్రతిపాదించిన కొంత ఆయకట్టు స్థిరీకరణ కాకుండా తొలగించబడిందన్నారు. దీని వలన ఆరుతడి, మెట్ట భూములకు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీరు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాప్తాడు, కనగానపల్లి, రామగిరి, సి.కే. పల్లి, కళ్యాణదుర్గం, ఆత్మకూరు, కూడేరు మండలాల్లోని రైతులు వర్షాభావ పరిస్థితులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాప్తాడు పర్యటనకు వచ్చిన సమయంలో అన్ని ప్రాంతాలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే మా నియోజకవర్గంలో నీరు లేక చాలా ఎకరాల భూమి బీడుగా ఉందన్నారు. అందుకే హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి ఉప కాలవలు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇందుకు అధికారులు 1,03,362 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే విధంగా డీపీఆర్ తయారీకి నిధులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం రూ.17.628కోట్లకు అంచనాలు సిద్ధం చేశారని.. వీటిని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చెన్నేకొత్తపల్లి మండలం పరిధిలోని కొన్ని గ్రామాలలో భూగర్భ జల మట్టం తీవ్రంగా తగ్గిపోయి సాగు, తాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందన్నారు. మండలంలోని వెంకటంపల్లి, ఓబుళంపల్లి, ఒంటికొండ, చిన్న మొగలాయిపల్లి, పెద్ద మొగలాయిపల్లి, మేడాపురం, కనముక్కల గ్రామాల రైతులు, గ్రామస్తులు నీటి కోసం కష్టాలు పడుతున్నారన్నారు. కనుముక్కల ఎర్ర చెరువు, మేడాపురం ఎం.ఐ. ట్యాంకులకు నీటిని సరఫరా చేసి సాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు. దీని వలన చెరువుల కింద ఉన్న వందల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడటంతో పాటు పరిసర వ్యవసాయ బోర్‌వెల్లల్లో భూగర్భ జలమట్టం పెరుగుతుందన్నారు. అలాగే తాగునీరు, పశువుల అవసరాలు కూడా తీరుతాయన్నారు. వెంకటంపల్లి గ్రామ సమీపంలో హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువ నుంచి కనుముక్కల ఎర్ర చెరువు, మేడాపురం ఎం.ఐ. ట్యాంకుకు కాలువ తవ్వకం చేపట్టేందుకు రూ.6.30 కోట్లు వ్యయం అవుతుందన్నారు. ఈ నిధులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత ఈ రెండు అంశాల వినతి పత్రాలు ఇవ్వగా, మంత్రి రామానాయుడు సానుకూలంగా స్పందించారు. అధికారుల ద్వారా నివేదికలు తీసుకుని.. నిధులు కచ్చితంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చేనేత, జౌళి పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

# నీటి సమస్య పరిష్కారానికి రూ.5కోట్లు ఇవ్వండి

## సీఎం, డీసీఎంకు మడకశిర ఎమ్మెల్యే రాజు విజ్ఞప్తి




మడకశిర (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం కర్ణాటక రాష్ట్రానికి ఆనుకుని ఉందని, సముద్ర మట్టానికి సుమారు 2వేల అడుగుల ఎత్తులో ఉండడం వల్ల మా నియోజకవర్గంలో తాగు,సాగు నీటి సమస్య దశాబ్దాలుగా పేరుకుపోయి ఉందని మడకశిర నియోజకవర్గ ప్రజల దీర్ఘకాల సమస్యను పరిష్కరించేందుకు తక్షణ సహాయం క్రింద రూ.5కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎంఎస్‌రాజు కోరారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం శాసనసభలో ఎమ్మెల్యేల స్పెషల్ మెన్షన్స్ సందర్భంగా రాజు తమ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మడకశిర ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించడానికి 20నెలల కాలంలో 200బోర్లు వేశామని వివరించారు. భూగర్భ జలాలు లేకపోవడంతో ప్రతి గ్రామంలోనూ ఈ పరిస్థితి ఉండడం వల్ల సమస్య పెద్దగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అత్యవసర నిధులు రూ.5కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మడకశిర నియోజకవర్గంలోని 5 మండలాలు, ఒక మున్సిపాలిటీలో ఉన్న ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల మీదుగా ఉన్న 11కేవీ, 33కేవీ విద్యుత్ వైర్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ వైర్లను తొలగించేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని శాసనసభ వేదికగా కోరారు.

# అహోబిలంలో ముగిసిన పార్వేట ఉత్సవం

ఆళ్లగడ్డ (చైతన్యరథం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పార్వేట పల్లకీ గురువారం అహోబిలం చేరుకుంది. రుద్రవరం నుంచి దిగువ అహోబిలానికి స్వామి పల్లకీ చేరుకోగానే ఆలయ అర్చకులు, గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లి స్వామికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామిని ప్రత్యేకంగా ఆరాధించారు. అనంతరం ఆలయంలో ప్రహ్లాద వరద స్వామి, జ్వాలా నరసింహస్వామిని కొలువుదీర్చి నవ కలశాలతో అభిషేకం చేశారు.

పార్వేటలో భాగంగా 32 రోజుల పాటు స్వామి ఊరూరా తిరిగి రావడంతో సేద తీర్చేందుకు అభిషేక, కైంకర్యాలు నిర్వహించినట్టు ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ తెలిపారు. ఈ ఘట్టంతో అహోబిలేశుడి పార్వేట ఉత్సవం ముగిసింది.



# తిరుమల శ్రీవారికి పుష్ప కైంకర్యం

## వెన్నుముకగా నిలుస్తున్న టీటీడీ ఉద్యానవన విభాగం

తిరుమల (చైతన్యరథం): తిరుమల క్షేత్రంలో శ్రీవారి పుష్ప కైంకర్యానికి విశేష ప్రాధాన్యత ఉంది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నభూతో న భవిష్యత్ అన్న చందంగా తిరుమలలో స్వామివారికి అనునిత్యం పుష్ప కైంకర్యాలు నిర్వహిస్తుంటారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన పుష్ప కైంకర్యాలకు నిర్విఘ్నంగా పుష్పాలను సరఫరా చేస్తూ స్వామివారి పుష్ప కైంకర్యాలకు టీటీడీ ఉద్యానవన విభాగం వెన్నుముకగా నిలుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యానవన విభాగం 1991 నుంచి తిరుమల, తిరుపతిలోని ఉద్యానవనాల అభివృద్ధి, సంరక్షణతో పాటు శ్రీవారి ఆలయానికి అవసరమైన పుష్పాల సరఫరాలో కీలక పాత్ర పోషిస్తోంది.తిరుమల, తిరుపతిలో కలిపి మొత్తం 61 ఎకరాల విస్తీర్ణంలో భక్తి, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంతో టీటీడీ ఉద్యానవనాలు విస్తరించి ఉన్నాయి.




ఇందులో 54 ఎకరాలు అలంకార ఉద్యానవనాలు మిగిలిన 7 ఎకరాలు పుష్పోత్పత్తి తోటలుగా వినియోగంలో ఉన్నాయి. తిరుమలలో ఏడాదికి సుమారు 450కు పైగా ఉత్సవాలు, వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున పుష్పాల వినియోగం భారీ స్థాయిలో ఉంటుంది.శ్రీవారి ఆలయం, ఉప ఆలయాలకు సంవత్సరానికి సుమారు 2.60 లక్షల నుంచి 2.70 లక్షల కిలోల పుష్పాలు అవసరమవుతుండగా... నిత్యం ధూప, దీప, నైవేద్యాలకు సగటున 300 కిలోల పుష్పాలను వినియోగిస్తున్నారు. తిరుపతిలోని స్థానిక ఆలయాలు, బయటి దేవాలయాల అవసరాలకు అదనంగా సంవత్సరానికి సుమారు 3లక్షల కిలోల పుష్పాలు సరఫరా అవుతున్నాయి.

NRT
AP Non Resident Telugu Society

# ప్రవాసాంధ్రులకు ఆపన్నహస్తం

# ఏపీఎన్ఆర్టీఎస్

(చైతన్యరథం ప్రతినిధి-అమరావతి)



ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో స్థిరపడిన ప్రవాసాంధ్రులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ఆపన్నహస్తం అందిస్తోంది ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్టీఎస్). ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ సంస్థ చైర్మన్‌గా డాక్టర్ వేమూరి రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. గత ప్రభుత్వంలో అచేతనంగా మారిన ఏపీఎన్ఆర్టీఎస్‌ని డాక్టర్ రవి తన సుదీర్ఘ అనుభవంతో గాడిలో పెట్టారు. సంస్థలోని వివిధ విభాగాలను యాక్టివేట్ చేసి ప్రవాసాంధ్రులకు సేవలు అందిస్తున్నారు.

## సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ

**స్వదేశానికి తరలించడం:** అత్యవసర సమయాల్లో నిరాశ్రయులైన, అర్హులైన వలసదారులను తిరిగి తీసుకురావడం, స్పాన్సర్‌ల నుంచి వేధింపులు, దుష్ప్రవర్తన ఎదుర్కొంటున్న వలసదారులను, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని భారతీయ రాయబార కార్యాలయం సహాయంతో స్వదేశానికి తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తుంది. భారతీయ రాయబార కార్యాలయం టికెట్ ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ఆపదలో ఉన్న వలసదారులకు విమాన టిక్కెట్టు అందిస్తుంది.

**ఎక్స్‌గ్రేషియా:** దురదృష్టవశాత్తు మరణించిన వలస కార్మికుల కుటుంబాలకు రూ.50వేలు ఆర్థిక సహాయం. బాధిత కుటుంబ ఆర్థిక స్థిరత్వం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఈ మొత్తాన్ని పంపిణీ చేస్తుంది.

**అమ్నెస్టీ:** అమ్నెస్టీ సమయంలో, ఇమ్మిగ్రేషన్ జరిమానాలు చెల్లించడం, వన్-వే విమాన టిక్కెట్లు, విమానాశ్రయం నుంచి వారి స్వస్థలాలకు రవాణా, ఆహార ఖర్చులతో పాటు సరైన నిధులు లేని నిరుపేదలు, చిక్కుకుపోయిన వలసదారులను స్వదేశానికి తిరిగిరావడానికి సహాయం చేస్తుంది.

**విద్యావాహిని:** విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఉచిత కౌన్సెలింగ్ నిర్వహించడం, మార్గనిర్దేశం చేయడం, వారి కలను సాకారం చేయడానికి సహాయపడటం. 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధి'పై అవగాహన కల్పించడం.

**ఏపీ పోలీస్ ఎన్ఆర్ఐ సెల్:** పోలీస్ డిపార్ట్మెంట్ (సీఐడీ సెల్) సహాయంతో విదేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులకు స్వదేశంలో ఎదురయ్యే స్థిరచర ఆస్తి, వైవాహిక వివాదాలు మోసాలు, ఇతరత్రా సమస్యలకు ఏపీఎన్ఆర్ఐ సెల్ ద్వారా సహాయ సహకారమందించడం.

### ప్రవాసాంధ్ర భరోసా బీమా

ప్రమాదవశాత్తు మరణం (లేదా) శాశ్వత వైకల్యం కలిగినా పరిహారం కింద రూ.10లక్షల ఆర్థిక సహాయం, ప్రమాదం వలన సంభవించే గాయాలు/అస్వస్థత చికిత్సకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల కింద రూ.లక్ష వరకు చెల్లింపు. బీమా చేసిన ఉద్యోగులు, విద్యార్థులకు మరెన్నో ప్రయోజనాలు అందిస్తుంది.



**అంబులెన్స్:** వలసదారుల మృతదేహాలను రవాణా చేయడానికి, విదేశాలకు వెళ్లాక అనారోగ్యం పాలై తిరిగి స్వదేశానికి వస్తున్న వారికి విమానాశ్రయాల నుంచి వారి స్వస్థలాలకు ఉచిత అంబులెన్స్ సేవలు.

**ఆన్‌లైన్ ఐటీ శిక్షణ:** విదేశాల్లో చదువుతున్న విద్యార్థులు, ఉద్యోగులు వారి నైపుణ్యాలను పెంచుకుని మరింత మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందడానికి కావాల్సిన నైపుణ్యాన్ని ఏపీఎస్ఆర్టీఎస్ ఆన్‌లైన్ ఐటీ శిక్షణ ద్వారా అందిస్తుంది. ముఖ్యంగా ట్రెండింగ్ సాఫ్ట్‌వేర్ శిక్షణలో తీర్చిదిద్దుతుంది.

**పాస్‌పోర్ట్, పీసీసీ:** పాస్‌పోర్ట్, పీసీసీ అప్లికేషన్లలో దిద్దుబాట్లు, డాక్యుమెంటేషన్, అపాయింట్మెంట్ల విషయంలో సహాయం.



**పుణ్యక్షేత్రాల పర్యటన:** ఏపీలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీకాళహస్తి, సింహాచలం, అన్నవరం, కాణిపాకం, శ్రీశైలం, ద్వారకాతిరుమల, ఇంద్రకీలాద్రి దేవాలయాల్లో ప్రత్యేక దర్శనాలు.



**పవిత్ర నాణేలు:** మీ ఇళ్లల్లో జరిగే శుభకార్యాల్లో వినియోగించడానికి దేవదేవుడైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి హుండీ నుంచి తీసుకొచ్చిన నాణేలను అందజేస్తుంది.




**ఏపీఎన్ఆర్టీ ట్రస్ట్:** ప్రవాసుల ద్వారా వారి సొంత గ్రామం లేదా వారు ఎంచుకున్న ప్రదేశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తుంది. అటువంటి గ్రామాలను, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కావాల్సిన అనుమతి తీసుకురావడానికి సహాయం చేస్తుంది.

**పెట్టుబడులకు మార్గదర్శకత్వం:** ప్రవాసాంధ్రులను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగమయ్యేలా ప్రోత్సహించడం. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్స్‌ను ప్రోత్సహించి, కొత్తగా కంపెనీలు స్థాపించడంలో ఎన్ఆర్టీలకు మార్గదర్శకత్వం వహిస్తారు.

### సక్రమ వలసలపై అవగాహన సదస్సులు

అధిక వలసలు ఉన్న ప్రదేశాల్లో సురక్షిత వలసలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. అక్రమ వలసల పరిణామాలు, సురక్షిత వలసల ప్రయోజనాలపై వలసదారులు, వారి కుటుంబాలకు అవగాహన కల్పించడం. విదేశాలకు వెళ్తున్న వలస కార్మికులకు ఆయా దేశాల్లో నడుచుకోవలసిన విధానాల గురించి తెలియచేయడానికి, వారి భద్రతకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన ప్రధాన కార్యక్రమం "ప్రీ డిపార్చర్ ఓరియంటేషన్, ట్రైనింగ్ (PDOT)".

## 'ఆపి' వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ శ్రీని గంగసాని

**ఆపి:** ప్రముఖ ప్రవాస భారతీయ వైద్యుల సంఘం అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ (ఆపి) ఉపాధ్యక్షుడిగా తెలుగు వ్యక్తి డాక్టర్ శ్రీని గంగసాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2026-27 సంవత్సరానికి ఆయన ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు.



డాక్టర్ శ్రీని గంగసాని ఎన్నిక పట్ల గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ హర్షం వ్యక్తం చేసింది. నాయకత్వం, సమాజం పట్ల ఆయనకున్న అంకితభావానికి దక్కిన సరైన గౌరవమని సొసైటీ కొనియాడింది. ఆయన పదవీ కాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ 'గేట్స్' ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## 'తాజా' 24వ అధ్యక్షుడిగా సాయిశంకర విశ్వనాధ

**జాక్సన్‌విల్లే:** అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం జాక్సన్‌విల్లేలో దశాబ్దాలుగా తెలుగు సంస్కృతిని కాపాడుతూ ప్రోత్సహిస్తున్న 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ జాక్సన్‌విల్లే' (తాజా) కొత్త నాయకత్వాన్ని ఎన్నుకుంది. సంఘం 24వ అధ్యక్షుడిగా సీనియర్ సభ్యుడు సాయిశంకర విశ్వనాధ బాధ్యతలు స్వీకరించారు. గత 26 ఏళ్లుగా జాక్సన్‌విల్లేలో నివసిస్తున్న ఆయన కుటుంబ సమేతంగా (సతీమణి జానకి, పిల్లలు హర్ష, సత్యశ్రీ) కమ్యూనిటీ సేవల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ ఏడాది ఆయన సారథ్యంలో 'తాజా' అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతోంది.

**మన సంస్కృతి-మన మూలాలు...**

సాయిశంకర విశ్వనాధ నాయకత్వంలోని కొత్త కమిటీ ప్రధానంగా మన మాతృభాషను తర్వాతి తరాలకు అందించడంపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా 'తెలుగు బడి'ని పునర్నిర్మించనున్నట్టు ఆయన ప్రకటించారు. ప్రవాస తెలుగు రాష్ట్రాల పిల్లలకు తెలుగు భాషను, మన సంస్కృతిని ఉచితంగా సరళ రీతిలో బోధించడమే ఈ బడి ముఖ్య ఉద్దేశం. అంతే కాకుండా ఈ ఏడాది నుంచి అధికారికంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలను కూడా నిర్వహించబోతున్నట్టు 'తాజా' కమిటీ గర్వంగా ప్రకటించింది. కేవలం పండుగ వేడుకలకే పరిమితం కాకుండా సమాజ సేవలోనూ ముందుండాలని నిర్ణయించింది.

**ఛారిటీ ఈవెంట్స్:** ప్రతి మూడు నెలలకు ఒకసారి (త్రైమాసికంలో) స్థానిక అవసరాలను గుర్తించి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**యువతకు పెద్దపీట:** రేపటి తరం నాయకులను తయారుచేసే క్రమంలో యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వాములను చేస్తూ వారిని నాయకత్వ స్థానాల్లోకి ప్రోత్సహించనున్నారు.

**ప్రత్యేక ఈవెంట్స్:** కేవలం తాజా సభ్యుల కోసం మాత్రమే కొన్ని ప్రత్యేకమైన సంప్రదాయ, విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించి సంఘాన్ని మరింత బలోపేతం చేయనున్నారు.



**పారదర్శకతతో కూడిన నాయకత్వం:**

భిన్న అభిప్రాయాలను గౌరవిస్తూ, అందరినీ కలుపుకుంటూ పారదర్శకమైన పాలన అందిస్తామని... కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సాయిశంకర విశ్వనాధ హామీ ఇచ్చారు. సభ్యుల అభిప్రాయాలకు విలువనిస్తూ వారి సూచనల మేరకు తాజా కార్యక్రమాలను మెరుగుపరుస్తామని తెలిపారు. స్నేహపూర్వకమైన, అంకితభావం గల కార్యవర్గ సభ్యులతో కలిసి పని చేయడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. 24 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం కలిగిన 'తాజా' 2026-27 సంవత్సరంలో మరిన్ని చిరస్మరణీయ విజయాలను సాధించాలని సభ్యులంతా ఆకాంక్షిస్తున్నారు.

## జూన్ 19, 20 తేదీల్లో 'మాటా' సింగింగ్ స్టార్ పోటీలు

**మాటా:** మన అమెరికా తెలుగు సంఘం (మాటా) రెండో కన్వెన్షన్ సందర్భంగా 'మాటా సింగింగ్ స్టార్' పోటీలను జూన్ 19, 20 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్, మ్యూజిక్ కంపోజర్, 'ఎల్ఎంఎ -బాలగంధర్వం' వ్యవస్థాపకుడు డాక్టర్ రామాచారి కొమండూరి అడ్వైజర్, మెంటార్‌గా వ్యవహరిస్తున్నారు.




కమిటీ, నిర్వాహకుల వివరాలు:
చైర్: హరికృష్ణ మహర్షి
కో-చైర్స్: చైతు మద్దూరి, రంగ మడిశెట్టి, శ్రీలక్ష్మి లక్కిశెట్టి, ఉష రమక
అడ్వైజర్స్: ప్రవీణ్ గూడూరు, దాము గేదెల, బాబా సొంత్యాన
సభ్యులు: శ్రీనివాస్ తమ్మ, అద్వైత్ బొందుగుల, విజయ పాతూరు, రామ్మోహన్, సత్యం, సుమ పెందోట
కన్వెన్షన్ కోర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ:
ప్రెసిడెంట్: రమణ కిరణ్ దుద్దాగి
కన్వీనర్: శ్రీధర్ గూడాల
కో-కన్వీనర్స్: టోనీ జన్ను, దాము గేదెల
ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్: ప్రవీణ్ గూడూరు
సెక్రటరీ: విజయ్‌భాస్కర్ కాలాల్
కోఆర్డినేటర్: గంగాధర్ ఉప్పల
కన్వెన్షన్ అడ్వైజరీ కమిటీ:
శ్రీనివాస్ గణగోని (ఫౌండర్, ఏసీ మెంబర్), ప్రదీప్ సామల (ఫౌండర్, ఏసీ మెంబర్), జితేందర్ రెడ్డి (ఏసీ మెంబర్).



# డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

## 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో టెక్ దిగ్గజాల ప్రశంసల జల్లు

ప్రపంచంలోనే అతి పెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని ప్రశంసించారు. "కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్ విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది" అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ వెల్లడించారు.

### ఏ దేశానికీ సాధ్యం కానిది భారత్ చేసింది: మెక్రాన్

"డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకుసాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారు" అని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు.

### ఏఐ వాస్తవం: చంద్రశేఖరన్

"ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్ లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోంది. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనది" అని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు.

### భారత్‌ది కీలక పాత్ర: డారియో

"గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుంది" అని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.



## కృత్రిమ మేధ మనల్ని కాదు..

# మనమే ఏఐని శాసించాలి

కృత్రిమ మేధ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో ప్రధాని మోదీ గురువారం ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు.

ఏఐకి పరివర్తన శక్తి

"ప్రపంచంలోనే ఆరోవంతు జనాభా భారత్లోనే ఉంది. కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోంది. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్ ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుంది. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉంది. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది.

అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుంది. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో ఉన్నాం. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న. ప్రజల సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్ మార్క్ లు. మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం కావాలి. కృత్రిమ మేధ మనల్ని కాదు.. మనం ఏఐని శాసించాలి" అని మోదీ వివరించారు.

# విమాన ప్రయాణికులకు డీజీసీఏ నిబంధనల షాక్



ఆకాశంలో మీ ప్రయాణం సాఫీగా సాగాలంటే ఇకపై మీ ప్రవర్తన అదుపులో ఉండాల్సిందే. లేదంటే ఎయిర్‌లైన్స్ విధించే 'నో-ఫ్లై' లిస్టులో చేరి విమానం ఎక్కే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా విమానాల్లో ప్రయాణించేవారు ఆ ఆరు తప్పులు చేస్తే అస్సలే ఊరుకునేది లేదని తాజాగా డీజీసీఏ స్పష్టం చేసింది. ఇందులో ఏ ఒక్క తప్పు చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయినా వెంటనే సదరు ప్రయాణికుడిపై 30 రోజుల పాటు ప్రయాణ నిషేధం విధిస్తామని హెచ్చరించింది. విమాన ప్రయాణంలో అతిగా ప్రవర్తించే వారిపై ఉక్కుపాదం మోపేందుకు పౌర విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) సిద్ధమైంది. విమానాల్లో ఇటీవల కాలంలో పెరుగుతున్న అవాంఛనీయ ఘటనలను దృష్టిలో ఉంచుకుని.. అసభ్య ప్రవర్తన నిర్వచనాన్ని మారుస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఉన్న నిబంధనలకు అదనంగా మరో ఆరు కొత్త కేటగిరీలను ఈ జాబితాలో చేర్చింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం.. విమానంలో క్రమశిక్షణ తప్పితే 30 రోజుల వరకు నిషేధం విధించే అధికారం ఎయిర్‌లైన్స్‌కు లభించింది.

### కొత్తగా చేర్చిన 6 కేటగిరీల వివరాలు

డీజీసీఏ తాజా ఆదేశాల ప్రకారం.. విమానంలో పొగత్రాగడం తీవ్రమైన నేరం. అలాగే దేశీయ విమానాల్లో మద్యం సేవించడం, అలాగే అంతర్జాతీయ విమానాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం కూడా తప్పే. అత్యవసర ద్వారాలను అనవసరంగా తాకడం లేదా లైఫ్ జాకెట్లు వంటి జీవ రక్షణ పరికరాలను అనుమతి లేకుండా వాడటం కూడా అసభ్య ప్రవర్తన కిందకే వస్తుంది. విమానం లోపల నినాదాలు చేయడం, నిరసనలకు దిగడాన్ని కూడా ఇకపై నేరంగానే పరిగణించనున్నారు. మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి ప్రయాణికులకు, సిబ్బందికి అసౌకర్యం కలిగించినా వెంటనే చర్యలు తీసుకుంటారు. అంతేకాకుండా అరవడం, తోటి ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం, ముందు సీట్లను తన్నడం లేదా ట్రే టేబుళ్లను విరగ్గొట్టడం వంటి వాటిని కూడా నేరంగానే చూడనున్నారు. గతంలో అయితే విమానంలో ఏదైనా తప్పు జరిగి ఎవరైనా ఫిర్యాదు చేస్తే స్వతంత్ర కమిటీ విచారణ జరిపి చర్యలు తీసుకునేది. కానీ తాజా ఉత్తర్వుల ప్రకారం.. పైన పేర్కొన్న ఆరు నేరాలలో ఏ ఒక్కటి చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయినా.. ఎయిర్‌లైన్స్ సంస్థలు స్వతంత్ర కమిటీతో సంబంధం లేకుండా నేరుగా ఆ ప్రయాణికుడిపై 30 రోజుల పాటు ప్రయాణ నిషేధం విధించవచ్చు.

# 'ఉచితాల'పై ఉతికారేసిన సుప్రీంకోర్టు

ఉచితాలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర విమర్శలు గుప్పించింది. సంక్షేమం పేరుతో ఉచిత పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను సోమరులుగా చేస్తున్నారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రజలు పనిచేయడానికి ఇష్టపడని కల్చర్ పెరిగిపోతుందని, ఇది మంచిది కాదని అభిప్రాయపడింది. ఈ క్రమంలో పంచుకుంటూపోతే అభివృద్ధికి ఏమీ మిగలదని మండిపడింది. తమిళనాడు ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాలకు ఇది వర్తిస్తుందని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే 'ఉచితాల'పై సుప్రీంకోర్టు గురువారం ఉదయం తీవ్ర విమర్శలు చేసింది. ఉచిత ఆహారం, విద్యుత్తును అందించడం కొనసాగిస్తే వాస్తవ అభివృద్ధికి ఎలా నిధులు సమకూర్చుకుంటారో చెప్పాలని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. త్వరలోనే ఎన్నికల జరగనున్న తమిళనాడులో ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత విద్యుత్ పథకం అమలుకు డీఎంకే ప్రభుత్వం ఆమోదించింది. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సబ్సిడీల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న రాష్ట్రాలు.. అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడాన్ని తప్పుబట్టింది. ముఖ్యంగా ఆర్థిక స్థోమత ఉన్నవారికి విచక్షణారహితంగా ఉచిత పథకాలను అందజేయడం వల్ల పని చేయకుండానే ప్రతిఫలం లభించే సంస్కృతి ఏర్పడిందని చెప్పింది. ఈ పథకాన్ని చివరి నిమిషంలో ఎందుకు ప్రకటించారో వివరించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. ప్రభుత్వ నిర్ణయంతో విద్యుత్ పంపిణీ సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వ్యాఖ్యానించింది. "ఉదయం లేవగానే ఉచిత ఆహారంతో మొదలుపెట్టి. తర్వాత ఫ్రీ సైకిల్, కరెంట్.. ఇప్పుడు మనం నేరుగా ప్రజల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసే దశకు చేరుకుంటున్నాం. ఒక్కసారి ఊహించుకోండి" అని అన్నారు. సంక్షేమ వ్యవస్థలో భాగంగా అల్పదాయ వర్గాల వారికి అందజేయడం సమంజసమే.. కానీ ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పంపిణీ చేస్తే ఎలా" అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు."విద్యను పొందలేని పిల్లలకు అందించడం ప్రభుత్వం విధి... కానీ సంపన్నులు ఇప్పటికీ ఉచితాలను ముందుగా వారి జేబుల్లో నింపుకుంటారు. రాష్ట్రాలు ఈ విధానపరమైన నిర్ణయాలను పునః సమీక్షించాల్సిన సమయం ఆసన్నమైంది" అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. "కొన్నిసార్లు నిజంగా ఆందోళన చెందుతాం. మిగులు రాష్ట్రమైనప్పటికీ మౌలిక సదుపాయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ఖర్చు చేయడం మీ బాధ్యత కాదా? దీనికి బదులుగా ఎన్నికల సమయంలో మీరు ఉచితాలను పంపిణీ చేస్తూనే ఉంటారు. ప్రభుత్వాల ఇటువంటి విధానాల కారణంగా అభివృద్ధికి ఒక్క పైసా కూడా మిగలదు.. ఇదీ మీది మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల సమస్య" అని తమిళనాడు ప్రభుత్వానికి కోర్టు తెలిపింది.

# ద.కొరియా మాజీ అధ్యక్షుడికి జీవిత ఖైదు

## 'మార్షల్ లా' విధించిన కేసులో తీర్పు

దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు జీవిత ఖైదు పడింది. ఆయన అధికారంలో ఉన్నప్పుడు దేశంలో మార్షల్ లా విధించిన కేసులో తీర్పు వెలువడింది. చట్టవిరుద్ధంగా పార్లమెంటును తన గుప్పిట్లోకి తీసుకునేందుకు, నేతలను అరెస్టు చేసేందుకు, అనియంత్రిత అధికారాన్ని చెలాయించేందుకు సైన్యం, పోలీసు బలగాలను సమీకరించినందుకుగాను తిరుగుబాటు కింద ఆయనను దోషిగా నిర్ధారించినట్టు న్యాయమూర్తి జీ కుయ్-యోన్ తెలిపారు. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ 2024 డిసెంబరులో అధికారంలో ఉన్న అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ దేశంలో 'మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో గంటల వ్యవధిలోనే ప్రకటనను



విరమించుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో అభిశంసనకు గురై పదవి కోల్పోయారు. 'మార్షల్ లా' విషయంలో ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించాయని ఆరోపిస్తూ.. ఆయనకు మరణశిక్ష విధించాలని ప్రత్యేక ప్రాసిక్యూటర్ వాదించారు. చివరకు కోర్టు జీవిత ఖైదు విధించింది.

'మార్షల్ లా' అమలులో భాగమైన అనేకమంది మాజీ సైనిక, పోలీసు అధికారులకూ కోర్టు శిక్ష విధించింది. రక్షణశాఖ మాజీ మంత్రి కిమ్ యోంగ్ హ్యూన్‌కు 30 ఏళ్ల జైలు శిక్ష పడింది. అనేక కేసులు ఎదుర్కొంటున్న యూన్ సుక్ యోల్ గతేడాది జులైనుంచి జైల్లో ఉన్నారు. ఓ కేసులో గత నెలలో ఆయనకు ఐదేళ్ల శిక్ష పడింది. మరోవైపు.. జీవిత ఖైదు పడిన మొదటి దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు ఆయనే కావడం గమనార్హం. ఈ తీర్పుపై ఆయన అప్పీల్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# బ్రిటన్ రాజు సోదరుడు ఆండ్రూ అరెస్ట్

## ఎప్ స్టీన్ సెక్స్ రాకెట్ వివాదం..



ఎప్ స్టీన్ సెక్స్ రాకెట్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. వాటిల్లో పలువురు ప్రముఖుల పేర్లు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఫైళ్లలో బ్రిటన్ రాజు సోదరుడు ఆండ్రూ మౌంట్ బాటెన్ విండ్సర్ పేరు కూడా ఉండటంతో అక్కడ రాజకీయంగా దుమారం రేగుతోంది. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేసినట్టు గురువారం యూకే పోలీసులు వెల్లడించారు. పదవీ దుర్వినియోగం ఆరోపణల కింద ఒక వ్యక్తిని కస్టడీలోకి తీసుకున్నామని పేర్కొన్నారు. మాజీ యువరాజు పేరు చెప్పకుండా ఈ అరెస్టు గురించి ప్రకటించారు. ఆండ్రూ.. బ్రిటన్ రాజు ఛార్లెస్‌కు స్వయాన సోదరుడు. ఎప్ స్టీన్ ఫైళ్లలో పేరు వెలువడినప్పటినుంచి ఆండ్రూ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. అంతేగాకుండా అమెరికాకు చెందిన ఓ బాధితురాలు ఆయనపై లైంగిక ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. 17ఏళ్ల వయసులో తనపై మూడుసార్లు లైంగికదాడికి పాల్పడ్డాడని ఆరోపించింది. ఆ పరిణామాల నేపథ్యంలో కొన్ని నెలల క్రితం తన రాయల్ టైటిల్ 'డ్యూక్ ఆఫ్ యార్క్'ను ఆండ్రూ వదులుకోవాల్సి వచ్చింది. అన్ని రాజ బిరుదులు, గౌరవాలు, అధికారాలను రాజు చార్లెస్ తొలగించారని బకింగ్హామ్ ప్యాలెస్ పేర్కొన్న సంగతి తెలిసిందే. దాంతోపాటు ఆయన్ను బలవంతంగా ఇంటినుంచి పంపించేశారు. ఈ కేసులో కఠినచర్యలు అనివార్యమని రాజు భావిస్తున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా రాజు చార్లెస్, రాణి కెమిల్లా.. బాధితుల వైపే ఉంటారని రాజభవన వర్గాలు స్పష్టం చేశాయి.

# ఇరాన్.. అణు జాగ్రత్తలు!

అణు ఒప్పందానికి సంబంధించి ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. పశ్చిమాసియాలో అగ్రరాజ్యం తన సైనిక బలాన్ని మోహరిస్తున్న నేపథ్యంలో.. ఇరాన్ తన అణుస్థావరాలను రక్షించుకొనేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఒకవేళ యూఎస్ దాడులకు పాల్పడినా..వాటిని తట్టుకుని నిలబడేలా అణుస్థావరాలపై గట్టి బంకర్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని వాషింగ్టన్‌కు చెందిన ఇన్స్టిట్యూట్ ఫర్ సైన్స్ అండ్ ఇంటర్నేషనల్ సెక్యూరిటీ ఉపగ్రహ చిత్రాలు వెల్లడిస్తున్నాయి. గత రెండు వారాల్లో ఇరాన్ మిలిటరీ కాంప్లెక్స్‌లోని న్యూ తలేఘాన్-2 కేంద్రంపై కాంక్రీటుతో ఓ లేయర్‌ను ఏర్పాటు చేసిందని ఇన్స్టిట్యూట్ పేర్కొంది. ఈ తలేమాన్-2 టెహ్రాను 30 కి.మీల దూరంలో ఉంది. ఫిబ్రవరి 13నాటి శాటిలైట్ చిత్రాలప్రకారం.. అణుస్థావరం మొత్తాన్ని పూర్తిగా కాంక్రీట్‌తో కప్పేశారు. ఇప్పుడు దానిపై మట్టి పోస్తున్నారు. ఇది త్వరలోనే పూర్తి బంకర్‌గా మారిపోతుందని,వైమానిక దాడులనుంచి దీనికి రక్షణ లభిస్తుందని ఐఎస్ఐఎస్ అధ్యక్షుడు డేవిడ్ అల్బ్రైట్ పేర్కొన్నారు.

కోలాంగ్- గాజౌ పర్వతం కింద సొరంగ మార్గాలను తవ్వినట్టు ఫిబ్రవరి 10నాటి ఉపగ్రహ చిత్రాలు వెల్లడిస్తున్నాయి. నటాంజ్ అణుశుద్ధి కేంద్రంనుంచి ఇది దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రయత్నాలన్నీ సొరంగంపై జరిగే వైమానిక దాడులనుంచి రక్షణ కల్పించేందుకేనని సంస్థ పేర్కొంది. ఈ ప్రాంతంలో కొన్ని వాహనాల కదలికలను గుర్తించింది. లోపల ఇరాన్ ఏవో కార్యకలాపాలు చేపడుతున్నట్టు సంస్థ అనుమానిస్తోంది. ఎస్ఫహాన్ అణుకేంద్రం వద్ద కూడా రక్షణ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈనెల 8నాటి ఉపగ్రహ చిత్రాలు వెల్లడిస్తున్నాయి.



# 37మంది దుర్మరణం

## నైజీరియాల గనిలో అలముకున్న విష వాయువులు



నైజీరియాలోని ఓ గనిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విషవాయువులు లీక్ కావడంతో 37మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 26మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు స్థానిక పోలీసులు వెల్లడించారు. ప్లాటూ రాష్ట్రంలోని కంపానీ జురాక్ ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన నైజీరియా ప్రభుత్వం.. గని ప్రాంతాన్ని మూసివేసింది. కార్మికులు గనిలో ఉన్న సమయంలో విషవాయువులు వెలువడటంతో బాధితుల సంఖ్య ఎక్కువగా ఉందని గనుల మంత్రి పేర్కొన్నారు. అయితే, అక్కడ ఏ తవ్వకాలు జరుగుతున్నాయి? వాటికి ప్రభుత్వ అనుమతి ఉందా? అన్న విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.

# కరాచీలో గ్యాస్ లీకేజీ

## పేలుడులో 16మంది మృతి.. 14మందికి గాయాలు



పాకిస్థాన్‌లోని కరాచీలో పేలుడు ఘటన సంభవించింది. ఓ రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో గ్యాస్ లీకేజీవల్ల పేలుడు చోటు చేసుకుంది. ప్రమాదంలో 16మంది మరణించారు. మృతుల్లో మహిళలు, చిన్నారులున్నారు. కరాచీలోని సోల్జర్ బజార్ ఏరియాలో దుర్ఘటన సంభవించింది. గుల్ రాణా కాలనీ ఏరియాలో ఉన్న ఓ బిల్డింగ్‌లో ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారు. గాయపడ్డవారిని సివిల్ ఆస్పత్రికి తరలించారు. తెల్లవారుజామున 4.15 నిమిషాలకు బిల్డింగ్ తొలి ఫ్లోర్‌లో గ్యాస్ లీకేజీ పేలుడు ఘటన జరిగినట్టు తెలుస్తోందని ఏఎస్పీ జెంషెడ్ అషేర్ తెలిపారు. గ్యాస్ పేలుడు వల్ల బిల్డింగ్‌లో కొంత భాగం కూలినట్లు రెస్క్యూ టీమ్ ఆఫీసర్ డాక్టర్ అబిద్ జలాలుద్దిన్ షేక్ తెలిపారు. మూడు అంతస్తుల బిల్డింగ్‌లో చిన్న చిన్న రూమ్‌లున్నాయని, స్థలం తక్కువగా ఉన్నందువల్ల రెస్క్యూ ఆపరేషన్ సవాల్‌గా మారినట్లు చెప్పారు. మృతుల్లో 8మంది మైనర్లు, నలుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. గాయపడ్డవారిలో ఏడుగురు మైనర్లున్నారు.

# ఏఐపై ఏటా అంతర్జాతీయ సదస్సు: గుటెరస్



ఏఐని నియంత్రించడం ఐరాస పని కాదని, కానీ ఏటా అన్ని దేశాలు,పౌర సమాజాలు, ప్రైవేటు కంపెనీలతో కలిసి అంతర్జాతీయ ఏఐ సదస్సు నిర్వహించాలని నిర్ణయించామని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ ఏఐ నిర్మాణంలో 3 కీలక వ్యవస్థలను గుర్తించామన్నారు. అత్యున్నత స్థాయి స్వతంత్ర అంతర్జాతీయ సైంటిఫిక్ ప్యానల్ అని, ఇందులో ప్రపంచం నలుమూలల నుంచి 40మంది నిపుణులను నియమించామని తెలిపారు. అంతర్జాతీయ సదస్సు ద్వారా ఎవరైనా ఏదైనా అంశంపై చర్చించే అవకాశం లభిస్తుందని వెల్లడించారు. దీనివల్ల ఏకాభిప్రాయ సాధనతోపాటు ఏఐలో అవకాశాలను పెంచడంతో పాటు రిస్కులను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. ఏఐకి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడంపై తాను చేసిన ప్రతిపాదన ఆమోదం పొందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఇజ్రాయెల్‌లో జాత్యాహంకారం?

## భారతీయ కార్మికులపై దుండగుల దాడి

ఇజ్రాయెల్‌లో భారతీయులపై దాడి జరిగింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీడియోను కాంగ్రెస్ నేత పవన్ ఖేరా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇజ్రాయెల్‌లోని గాజా సరిహద్దు, అష్కెలాన్ ప్రాంతంలో మంగళవారం రాత్రిపూట ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు భారతీయ కార్మికులు స్తానికంగా పని చేస్తున్నారు. వారు పని ముగించుకుని వెళ్తుండగా, కొందరు ఇజ్రాయెల్‌కు చెందిన దుండగులు ఫాలో అవుతూ వెళ్లారు. అనంతరం ఒక పార్కులోకి చేరుకోగానే ఇద్దరిపై దాడికి దిగారు. అకస్మాత్తుగా విచక్షణారహితంగా దాడి చేసి, వారి దగ్గర నుంచి నగదు దోపిడీకి ప్రయత్నించారు. ఘటనలో బాధితుల ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలేవీ తెలియరాలేదు. కానీ, దీనిపై ఫిర్యాదు అందుకున్న ఇజ్రాయెల్ పోలీసులు దాడికి పాల్పడ్డవారిలో ఇద్దరు నిందితుల్ని అరెస్టు చేశారు. వారిద్దరూ 19 ఏళ్లలోపువారే. ఇది జాత్యాహంకార దాడి అని కొందరు విమర్శిస్తున్నారు. మరోవైపు.. బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు శిక్ష పడేలా జోక్యం చేసుకోవాలని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్‌ను పవన్ ఖేరా కోరారు. బాధితులకు తగిన చికిత్స అందించాలని సూచించారు. అలాగే త్వరలో ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారని, ఈ సందర్భంగా భారతీయ కార్మికులపై దాడి, వారి భద్రత గురించి మోదీ చర్చలు జరపాలని పవన్ ఖేరా కోరారు.

# జింబాబ్వే మరో సంచలనం

## శ్రీలంకపై అద్భుత విజయం - బ్రియాన్ బెనెట్ విధ్వంసం



కొలంబో: టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వే మరో సంచలనం నమోదు చేసింది. గ్రూప్ స్టేజ్‌లో అగ్రస్థానంతో ముగించింది. తొలుత ఆస్ట్రేలియాను ఓడించిన ఆ జట్టు.. లీగ్ స్టేజ్ తమ చివరి మ్యాచ్‌లో శ్రీలంకపై 6 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఇప్పటికే శ్రీలంక, జింబాబ్వే సూపర్-8కి చేరాయి. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 178/7 స్కోరు చేసింది. అనంతరం జింబాబ్వే బ్యాటింగ్ ప్రారంభించింది. 19.3 ఓవర్లలో నాలుగు వికెట్లను కోల్పోయి టార్గెట్ను ఛేదించిం ది. మూడో వికెట్‌కు వీరిద్దరూ కలిసి 40 బంతుల్లోనే 69 పరుగు లను జోడించారు. బ్రియాన్ బెనెట్ (63) హాఫ్ సెంచరీ సాధించ గా.. సికందర్ రజా (45) దూకుడుగా ఆడేశాడు. 19వ ఓవర్‌లో హేమంత రెండు వికెట్లు తీసి జింబాబ్వేను కాస్త భయపెట్టాడు. అయితే, బెనెట్‌తో కలిసి మున్యాంగా (8) విజయతీరాలకు చేర్చాడు. శ్రీలంక బౌలర్లలో హేమంత 2.. వెల్లలాగే, శనక చెరో వికెట్ తీశారు.

**నిశాంక హాఫ్ సెంచరీ..**

అంతకుముందు టాస్ నెగ్గిన శ్రీలంక బ్యాటింగ్ ఎంచుకుంది. పాథున్ నిశాంక (62) హాఫ్ సెంచరీ సాధించడంతో.. శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. పవన్ రత్నాయకే (44), కుశాల్ పెరీరా (22) రాణించారు. కుశాల్ మెండిస్ (14), కమిందు మెండిస్ (7), దాసున్ శనక (6) విఫలమయ్యారు.. జింబాబ్వే బౌలర్లలో ముజరబాని 2, గ్రీన్ కెమెర్ 2, ఇవాన్స్ 2, బర్ల్ ఒక వికెట్ తీశారు.

**టీమ్ ఇండియాకు వార్నింగే..**

ఒక్క మ్యాచ్ ఓడిపోకుండా జింబాబ్వే సూపర్ -8లో అడుగు పెట్టింది. మూడు మ్యాచుల్లో విజయం సాధించగా.. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పెద్ద జట్లకు షాక్ ఇచ్చిన జింబాబ్వే ఆటతీరుతో ఇప్పుడు భారత్‌కు సవాల్ తప్పదని క్రికెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎందుకంటే సూపర్ -8లో జింబాబ్వే మన గ్రూప్‌లోనే ఉంది. విండీస్, దక్షిణాఫ్రికాతోనే కాకుండా జింబాబ్వే కూడా గట్టిపోటీనివ్వడం ఖాయమని తెలుస్తోంది. ఫిబ్రవరి 26న జింబాబ్వేతో భారత్ ఆడనుంది.

# ఇటలీ చిత్తు..విండీస్ విజయాలు పరిపూర్ణం




టీ20 ప్రపంచ కప్‌లో కోల్‌కతా వేదికగా ఇటలీతో జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్లో వెస్టిండీస్ 42 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 20 ఓవర్లలో 165/6 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో షమార్ జోసెఫ్ (4/30) దెబ్బకు ఇటలీ 18 ఓవర్లలో 123 పరుగులకే ఆలౌటైంది. బెన్ మనెంటి (26) టాప్ స్కోరర్. షమార్‌తో పాటు విండీస్ బౌలర్లు మాథ్యూ ఫోర్డె 3, మోతీ 2, అకీల్ ఒక వికెట్ తీశారు. ఒకే మ్యాచ్‌లో నాలుగు వికెట్లు, నాలుగు క్యాచ్‌లు అందుకున్న తొలి ప్లేయర్‌గా షమార్ జోసెఫ్ ఘనత సాధించాడు.

**షై హోప్ హాఫ్ సెంచరీ..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ (75) ఆదుకున్నాడు. బ్రాండన్ కింగ్ (4), షిమ్రోన్ హెట్‌మెయేర్ (1), రోవన్ పావెల్ (9) విఫలం కాగా.. రోస్టన్ ఛేజ్ (24)తో కలిసి షై హోప్ జట్టుకు మెరుగైన స్కోరు అందించాడు. ఈ క్రమంలో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. ఆఖర్లో షెర్ఫానె రూథర్‌ఫోర్డ్ (24), మాథ్యూ ఫోర్డె (16) దూకుడుగా ఆడటంతో విండీస్ స్కోరు 160 పరుగులు దాటింది. ఇటలీ బౌలర్లలో బెన్ మనెంటి 2, క్రిషన్ 2.. అలీ హసన్, డ్రాకా చెరో వికెట్ తీశారు. భారత్, దక్షిణాఫ్రికా, జింబాబ్వేతో కూడిన గ్రూప్‌లో విండీస్ సూపర్ -8 మ్యాచులను ఆడనుంది. ఫిబ్రవరి 23న జింబాబ్వేతో, ఫిబ్రవరి 26న దక్షిణా ఫ్రికాతో, మార్చి 1న భారత్‌తో విండీస్ తలపడనుంది.

# టీ20 ప్రపంచకప్ 2028కి అర్హత సాధించిన బంగ్లాదేశ్

టీ20 ప్రపంచ కప్ 2026 నుంచి అనూహ్యంగా వైదొలిగిన బంగ్లాదేశ్ క్రికెట్ జట్టుకు ఓ శుభవార్త. 2028లో జరిగే టీ20 ప్రపంచ కప్‌కు ఆ జట్టు నేరుగా అర్హత సాధించింది. ఈ మెగా టోర్నీకి సంబంధించి గురువారం అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక ప్రకటన చేసింది. ఆతిథ్య దేశాలైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్లు నేరుగా ఈ మెగా టోర్నీకి అర్హత సాధించినట్లు తెలిపింది. బంగ్లాదేశ్ కూడా ఈ ఈవెంట్లో పాల్గొంటుందని ఐసీసీ పరోక్షంగా స్పష్టం చేసింది. టీ20 ప్రపంచ కప్ 2026 ఎడిసన్ ఫిబ్రవరి 7న భారత్-శ్రీలంక వేదికగా ప్రారంభమై సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. వీటిని ఏ, బీ, సీ, డీ అని నాలుగు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2 జట్లు సూపర్-8కు




అర్హత సాధించాయి. గ్రూప్-ఏ నుంచి భారత్, పాకిస్థాన్, గ్రూప్-బీ నుంచి శ్రీలంక, జింబాబ్వే జట్లు సూపర్-8కి క్వాలిఫై అయ్యాయి. అలానే గ్రూప్-సీ నుంచి వెస్టిండీస్, ఇంగ్లండ్, గ్రూప్-డీ నుంచి సౌతాఫ్రికా, న్యూజిలాండ్ సూపర్-8కి అర్హత సాధించాయి. ఆస్ట్రేలియాను ఓడించి జింబాబ్వే అనూహ్య రీతిలో సూపర్-8లో అడుగుపెట్టింది. ఈ టోర్నీలో సూపర్-8కి అర్హత సాధించిన జట్లు 2028లో జరిగే టీ20 ప్రపంచ కప్‌కి నేరుగా అర్హత సాధించాయి. అలానే ఆతిథ్య దేశా లుగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా కూడా టోర్నీకి అర్హత సాధించా యి. వీటితో పాటు బంగ్లాదేశ్, ఆఫ్గనిస్థాన్, ఐర్లాండ్ జట్లు కూడా ఐసిసి ర్యాంకింగ్స్ ఆధారంగా టీ20 ప్రపంచకప్ 2028 టోర్నీకి నేరుగా క్వాలిఫై అయ్యాయి. ప్రస్తుతం ఐసీసీ ర్యాంకింగ్స్ బంగ్లాదేశ్ 9వ స్థానంలో ఉంది. ఆఫ్గనిస్థాన్ 10వ స్థానంలో, ఐర్లాండ్ 12వ స్థానంలో ఉన్నాయి. 2028 టోర్నమెంట్ కోసం మిగిలిన ఎనిమిది స్థానాలను క్వాలిఫైయింగ్ మ్యాచుల ద్వారా నిర్ణయిస్తారు.

# రెండో టీ20 ఆస్ట్రేలియా మహిళా జట్టు విజయం



*కాన్‌బెర్రా: ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత మహిళా జట్టుకు ఓటమి ఎదురైంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌లో భారత్‌పై ఆసీస్ 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. అనంతరం భారత్ 9 వికెట్లను కోల్పోయి 144 పరుగులే చేయగలిగింది. హర్మన్ ప్రీత్ కౌర్ (36), స్మృతి మందాన (31), షెఫాలీ వర్మ (29), రిచా ఘోష్ (19) రాణించినా జట్టును గెలిపించలేకపోయారు. ఆసీస్ బౌలర్ల లో ఆష్లే గార్డెనర్ 3. కిమ్ గార్త్ 2, అన్నాబెల్ సదర్లాండ్ 2, సోఫీ 2 వికెట్లు తీశారు. తొలి టీ20లో భారత్ గెలిచిన సంగతి తెలిసిం దే. ఇక సిరీస్ విజేతను తేల్చే ఆఖరి మ్యాచ్ ఫిబ్రవరి 21న అడిలైడ్ వేదికగా జరగనుంది.*

**వోల్ హాఫ్ సెంచరీ..**

*టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' జార్జియా వోల్ (88) అద్భుతంగా హాఫ్ సెంచరీ సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 163 పరుగులు రాబట్టింది. బెత్ మూనీ (46) రాణించింది. పెర్రీ (7), పోయబ్ లిటీ ఫీల్డ్ (6) విఫలమయ్యారు. ఆష్లే గార్డెనర్ 10 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అరుంధతిరెడ్డి 2, రేణుకా సింగ్ ఠాకూర్ ఒక వికెట్ తీశారు.*



# వరుస వికెట్లతో వరుణ్ చక్రవర్తి రికార్డ్

టీమిండియా స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గురించి క్రికెట్ అభిమానులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తనదైన స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపిస్తాడు. ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ 2026లో చక్కటి ప్రదర్శన చేస్తున్నాడు.

ఈ టోర్నీలో ఇప్పటి వరకు తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. తాజాగా వరుణ్ అరుదైన రికార్డ్ క్రియేట్ చేశాడు. ఇంటర్నేషనల్ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో వికెట్లు తీసిన తొలి భారత స్పిన్నర్‌గా నిలిచాడు. నిన్న(బుధవారం) నెదర్లాండ్స్‌తో అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు తీయడం ద్వారా వరుణ్ చక్రవర్తి ఈ ఫీట్‌ను సాధించాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి.. తన మిస్టరీ స్పిన్‌తో నెదర్లాండ్స్ పతనాన్ని శాసించాడు. పవర్ ప్లే ఆఖరి ఓవర్ నాలుగో బంతికి నెదర్లాండ్స్ ఓపెనర్ మాక్స్ ఓ డౌడ్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో వరుసగా అత్యధిక మ్యాచుల్లో వికెట్లు తీసిన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.

నెదర్లాండ్స్ బ్యాటర్ ఓడౌడ్ వికెట్.. అంతర్జాతీయ టీ20ల్లో వరుణ్‌కి వరుసగా 17వ మ్యాచ్‌లో దక్కిన వికెట్ కావడం గమన్హారం. అలానే టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ జూన్ 2024 నుంచి డిసెంబర్ 2025 మధ్య భారత్ తరపున వరుసగా 17 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్‌ను సాధించాడు.

తాజాగా నెదర్లాం డ్స్ మ్యాచ్‌లో వికెట్లు తీయడం ద్వారా వరుణ్ చక్రవర్తి.. అర్ష్‌దీప్ సింగ్ రికార్డ్‌ను సమం చేశాడు. అతను 2025 నుంచి నిన్న(బుధవారం)నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్ వరకు వరుసగా 17 మ్యాచ్‌ల్లో వికెట్లు తీశాడు. ఈ 17 మ్యాచ్‌ల్లో వరుణ్ చక్రవర్తి మొత్తం 31 వికెట్లు పడగొట్టాడు. ఈ జాబితాలో వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్ తర్వాత టీమిండియా మాజీ క్రికెటర్ ఆశిష్ నెహ్రా ఉన్నాడు. నెహ్రా వరుసగా 13 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్ పడగొట్టాడు.

# చైతన్య రథం సినిమా


శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 X

## 'జననాయగన్'.. ఇప్పట్లో డౌటేనా?



తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ చివరి చిత్రంగా వస్తున్న 'జననాయగన్' ప్రస్తుతం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుంది. దాదాపు రూ.300 కోట్ల భారీబడ్జెట్‌తో రూపుదిద్దుకున్న సినిమా, సెన్సార్ బోర్డు అభ్యంతరాల వల్ల విడుదలకు నోచుకోక అగమ్యగోచరంగా మారింది. అటు కోర్టులనుంచి కూడా పాజిటివ్ రిజల్ట్ రాకపోవడంతో, సినిమా కోసం అహర్నిశలు శ్రమించిన దర్శకనిర్మాతలు ఇప్పుడు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారు. ముఖ్యంగా దర్శకుడు హెచ్ వినోద్ ఈ ప్రాజెక్ట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సినిమాలో మతపరమైన సున్నిత అంశాలు ఉన్నాయని, ఆర్మీని అవమానించేలా సంభాషణలు ఉన్నాయని సెన్సార్ బోర్డు అభ్యంతరం తెలపడం సినిమా విడుదలకు ప్రధాన అడ్డంకిగా మారింది. గతంలో ఇతర సినిమాలకు అండగా నిలిచిన సినీ పెద్దలు, విమర్శకులు కూడా ఈ విషయంలో సహాయం చేయడానికి ముందుకు రాకపోవడం వినోద్‌ను మరింత ఆవేదనకు గురిచేస్తోంది. విజయ్ రాజకీయాల్లోకి వెళ్లే ముందు వస్తున్న చివరి సినిమా కావడంతో అభిమానులు ఈ చిత్రం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదాల పర్వంతో సతమతమవుతోంది. ప్రస్తుతం ఏప్రిల్ 30న విడుదలయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నా, అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. దీంతో విజయ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

## ఆరా ఆఫ్ ఉస్తాద్.. చితక్కొట్టుడే




పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి రావాల్సిన లేటెస్ట్ ప్రాజెక్టు "ఉస్తాద్ భగత్ సింగ్". దర్శకుడు హరీష్‌శంకర్ తెరకెక్కిస్తున్న సాలిడ్ ప్రాజెక్టునుంచి మొదటి సాంగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. తరువాతి పాటగా ఆరా ఆఫ్ ఉస్తాద్ అంటూ అనౌన్స్ చేశారు. లేటెస్ట్‌గా దీని తాలూకా ప్రోమోని విడుదల చేశారు. అయితే ఈ ప్రోమోలో మరీ ఎక్కువ డీటెయిల్స్ లేవు కానీ, సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ మాస్ కొట్టుడు మళ్లీ పవన్ కళ్యాణ్ అభిమానులకి గబ్బర్ సింగ్ రోజులు వెనక్కి తెచ్చేలా కనిపిస్తుంది. అలాగే పవన్ చూపించిన కొన్ని విజువల్స్ కూడా హరీష్ శంకర్ మార్క్ ఫ్లేవర్‌లో కనిపిస్తున్నాయి. దీనితో ఫ్యాన్స్ ఇప్పుడు ఈ ఫుల్ సాంగ్ కోసం మరింత ఎగ్జైటెడ్‌గా చూస్తున్నారు. ఇక ఈ సాంగ్‌ని మేకర్స్ ఈ ఫిబ్రవరి 22న రిలీజ్‌కి తీసుకొస్తున్నారు. ఇక ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తుండగా.. మార్చ్ 26న గ్రాండ్‌గా రిలీజ్‌కి రానుంది.

## దురంధర్ -2.. సెన్సార్ ట్విస్ట్




బాలీవుడ్ టాలెంటెడ్ హీరో రణ్వీర్‌సింగ్ హీరోగా సారా అర్జున్ హీరోయిన్‌గా దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన సెన్సేషనల్ హిట్ చిత్రం "ధురంధర్". ఈ సినిమాకి సీక్వెల్‌గా రానున్న ధురంధర్-2 పట్ల కూడా మంచి హైప్ నెలకొంది. అయితే ఈ చిత్రం సెన్సార్‌కి సంబంధించి కొన్ని రూమర్స్ మొదలయ్యాయి. పార్ట్-1ని మేకర్స్ ఏకంగా మూడున్నర గంటలపాటు కట్ చేస్తే.. పార్ట్-2ని కూడా ఇదే రీతిలో భారీ రన్‌టైంతోనే సెట్ చేసినట్టు తెలుస్తుంది. అయితే గతభాగం కంటే ఒక పది నిమిషాలు తక్కువే ఈసారి ఉన్నట్టు తెలుస్తుంది. అంతే కాకుండా పార్ట్-1కి సెన్సార్ యూనిట్ కేవలం పెద్దలు మాత్రమే చూసే సినిమాగా ఏ రేటెడ్ సర్టిఫికెట్ అందించారు. కానీ ఈసారి బిగ్ ఛేంజ్ ఏంటంటే పార్ట్-2కి మాత్రం యూ/ఏ సర్టిఫికెట్ వచ్చినట్టు తెలుస్తుంది. సో ఈసారి ధురంధర్‌కి ఇది ఎఫెక్ట్ అవుతుందా? లేక ప్లస్ అవుతుందా? అనేది వేచి చూడాలి. మేకర్స్ పార్ట్-2ను గ్రాండ్‌గా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్‌కి సిద్ధం చేస్తుండగా తెలుగు వెర్షన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

## టాక్సిక్.. బ్లాస్టింగ్ అప్‌డేట్




రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న ది మోస్ట్ అవైటెడ్ చిత్రం 'టాక్సిక్'. ఎప్పుడెప్పుడు వస్తుందా అని యష్ ఫ్యాన్స్‌ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ప్రాజెక్టు ఇది. గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్టు పూర్తి యాక్షన్ థ్రిల్లర్ ఎంటర్‌టైనర్ అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సినిమా నుంచి మేకర్స్ తాజాగా ఓ బ్లాస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. టాక్సిక్ టీజర్‌ను ఫిబ్రవరి 20న ఉదయం 9.35 గంటలకు విడుదల చేయబోతున్నారట. టీజర్ అనౌన్స్‌మెంట్‌కు సంబంధించిన పోస్టర్‌లో యష్ ఒక పవర్‌ఫుల్ అండ్ డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్నాడు. టీజర్ ద్వారా సినిమా అసలు కథేంటి, యష్ క్యారెక్టర్ ఎలా ఉండబోతుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా వేచి చూస్తున్నారు. సినిమాలో కియారా అద్వానీ, నయనతార, హ్యూమా ఖురేషి, రుక్మిణి వసంత్, తారా సుతారియా వంటి స్టార్ హీరోయిన్లు నటిస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు నెక్స్ట్ లెవెల్‌కు చేరుకున్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ మరియు మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రానికి రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్నాడు. టాక్సిక్ టీజర్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూద్దాం.

## డిటెక్టివ్ రాంబోగా సిద్ధు

సిద్ధు జొన్నలగడ్డకు గత రెండు చిత్రాలు అంతగా కలిసి రాలేదు. దీంతో ఆయన భారీ హిట్‌కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ' ఫేమ్ ఆర్‌జేఎస్ స్వరూప్ దర్శకత్వంలో చేయబోతున్న చిత్రంపై ఎన్నో ఆశల్ని పెట్టుకున్నారు. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి 'రాంబో' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు తెలిసింది. ఓ సాధారణ యువకుడు అనుకోని పరిస్థితుల్లో డిటెక్టివ్ ఏజెంట్‌గా మారితే ఏం జరిగిందన్నదే చిత్ర కథాంశమని, వినోదంతోపాటు సస్పెన్స్ ప్రధానంగా నడుస్తుందని సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో సిద్ధు జొన్నలగడ్డ ఇప్పటికే 'డీజే టిల్లు' 'టిల్లు స్క్వేర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్స్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన లక్కీ బ్యానర్‌లో మరో హిట్ పక్కా దక్కుతుందనే నమ్మకంతో ఉన్నారు సిద్ధు జొన్నలగడ్డ.




## కల్ట్‌తో.. విశ్వక్ ప్రయోగం




మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టాడు. విశ్వక్ స్వీయ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'కల్ట్'. 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాల తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్రం ఎంతో ఉత్కంఠ భరితంగా, సాహసోపేతమైన కథాంశంతో ఉండబోతుందని తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా ద్వారా ఏకంగా 40మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇందులో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్నట్టు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి కాలపు యువతను ఆకట్టుకునేలా ఒక కొత్త తరహా కథను విశ్వక్‌సేన్ స్వయంగా రాసి తెరకెక్కించినట్టు తెలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు మరియు ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.అయితే తాజాగా ఈసినిమా టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ సంభాషణలు రాస్తుండటం విశేషం. సందీప్ కాకర్ల మరియు కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతోపాటు హిందీ, ఇంగ్లీష్, జపనీస్ మరియు స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## దిల్‌రాజు చేతికి 'బైకర్'




శర్వానంద్ స్పోర్ట్స్ డ్రామా 'బైకర్' మంచి బజ్ క్రియేట్ చేసుకుంది. ఈ సినిమాను దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర డైరెక్ట్ చేస్తుండగా తొలి తెలుగు రేసింగ్ చిత్రంగా మూవీ ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అవుతోంది. ఇక ఈ సినిమానుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ మూవీపై అంచనాలను పెంచాయి. అయితే, తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన థియేట్రికల్ డీల్ క్లోజ్ అయినట్టు సమాచారం. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్ర రైట్స్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు దక్కించుకున్నాడు. నైజాం, ఏపీ ప్రాంతాల థియేట్రికల్ రైట్స్‌ను ఆయన సుమారు రూ.20 కోట్లకు దక్కించుకున్నట్లు సినీ సర్కిల్స్ టాక్. ఈ సినిమాకు దిల్ రాజు డిస్ట్రిబ్యూషన్ మరో బలంగా మారడం ఖాయమని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఇక ఈ సినిమాలో యాంగ్రీ స్టార్ రాజశేఖర్ ఓ కీలక పాత్రలో నటిస్తుండగా అందాల భామ మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. గిబ్రాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ ప్రొడ్యూస్ చేస్తుంది. వేసవి కానుకగా చిత్రాన్ని ఏప్రిల్ 3న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.